మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..
హైదరాబాద్ | 18 శనివారం | జులై 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 123
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram, Visakhapatanm,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

మంత్రులపై గుస్సా!

- మంత్రులకు క్లాస్ పీకిన కేసీ వేణుగోపాల్
- సర్కార్ విధుల కన్నా..సొంత పనులపైనే దృష్టి
- సొంత పనులను చక్కబెట్టుకోవడంలో శ్రద్ధ
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లని మంత్రులు
- మూడునెలల్లో తీరుమారాలి..లేకుంటే చర్యలే
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాల్సిందే
- కాంగ్రెస్ గెలవని సెగ్మెంట్ల మంత్రులకు చిక్కులే..

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలోనే కీలక మంత్రులపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం చెందారు. వ్యవహార శీలి బాగోలేదని, త్వరలో వీటిని మార్చుకోక పోతే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదని, నిర్లక్ష్యంగా,నిర్లిప్తతతో ఉన్న మంత్రులకు ఉద్వాసన పలకక తప్పదని కేసీ హెచ్చరిం చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొందాలని, విపక్షాలకు తావు ఇవ్వకూడదని, ఎక్కడైతే కాంగ్రెస్ విజయం తగ్గితే, ఆ మంత్రులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించినట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర మంత్రులపై ఏజన్సీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గుస్సా అయినట్టు తెలిసింది. కార్యాల యం ప్రారంభోత్సవాని కి సీఎం సహా మంత్రులు, కీలక నేతలు హాజరయ్యారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత కేసీ వేణుగో పాల్ ఇంట్లో నిర్వహించిన సమావేశంలో మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు విశ్వవనీయ వర్గాల ద్వారా తెలిసింది. మెజార్టీ మంత్రుల పనితీరు సరిగా లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు వినికిడి. ఒక్కో మంత్రి పేరును ప్రస్తావిస్తూ వచ్చిన ఫిర్యాదులను చదివి వినిపించినట్లు సమాచారం. ఎవరెవరు ఏం చేస్తున్నారో వివరాలు తనవద్ద ఉన్నాయని, తీరుమార్చుకోక పోతే మంత్రివర్గంలో కొనసాగించడం కష్టమని హెచ్చరికలు జారీ చేసినట్లు వినిపిస్తోంది.

1న కేంద్ర బడ్జెట్

- 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
- రెండు విడతలుగా పార్లమెంట్ సమావేశాలు
- డిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా 2 విడతలు
- తొలి సమావేశాలు 31 నుంచి పిబ్రవరి 13
- రెండో విడత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4వరకు
- తొలిరోజు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 31 నుంచి జరిగే అవకాశం ఉంది. సమావేశాల ప్రారంభం రోజున పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. రెండు విడతలుగా జరిగే ఈ సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరగనున్నాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఎప్పటిలాగే వేతన జీవులు తమకు ఏదైనా ఉపశమనం లభిస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈసారి పన్ను చెల్లింపుదారులకు ఊరటని వ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. ఇలా చేయడం వల్ల సామాన్యుల కొనుగోలు శక్తి పెరిగి, వృద్ధికి ఊతం లభిస్తుందని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. వేతన జీవులకు ఊరట కలిగిస్తే.. ప్రత్యక్ష పన్నులు, జీఎస్టీ వసూళ్లు పెరిగి, ఖజానాకు పెద్ద మొత్తంలో రాబడి వస్తుందని భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత ఆర్థిక వ్యవస్థ.. 2024-25లో 6.4 శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేయొచ్చని కేంద్ర గణాంక కార్యాలయం అంచనాలను వెల్లడించింది. ఆర్‌బీఐ కూడా 6.6 శాతం వృద్ధిని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో 2025 బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం వృద్ధికి ఊతమిచ్చే చర్యలు చేపట్టొచ్చన్న అంచనాలున్నాయి. మరోవైపు, కొత్త పన్ను

ఐటీఈతో కీలక ఒప్పందం

- తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్ పర్యటన
- సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాభివృద్ధిపై అధ్యయనం
- సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి,20కి పైగా విభిన్న డొమైన్‌ల పరిశీలన
- స్కిల్ డవలప్‌మెంట్‌లో ఐటీఈతో కీలక ఒప్పందం

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

'తెలంగాణ రైజింగ్' ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన కొనసాగుతోం ది. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సంద ర్శించారు. సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించిం ది. ఆయా రంగాలలో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. తెలంగాణలో స్కిల్స్ డెవలప్‌మెంట్ పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో స్కిల్స్ డెవలప్ మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడాని కి ముందుకొచ్చిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సెంట్రల్ కాలేజీతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ మధ్య కీలకమైన ఒప్పందం కుదిరింది. క్యాంపస్ పరిశీలన అనంతరం జరిగిన చర్చలు, సంప్ర దింపుల మేరకు తెలంగాణలో స్కిల్స్ డెవలఎ మెంట్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడా నికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ సమ క్షంలో సింగపూర్ ఐటీఈ అధికారులు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైఎస్ చాన్సలర్ వీఎల్ వీఎస్ఎస్ సుబ్బారావు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పంద కార్యక్రమం లో ఐటీఈ సింగపూర్ అకడమిక్, అడ్మిన్

కొత్త దనమేది?

- పాతవారిని పక్కన పెట్టి కొత్తవారికి ఛాన్సిస్తే..మీరేం చేశారు..
- 18మందికి మొదటిసారి అవకాశమిచ్చా..వేగమేదీ?
- మీ పనితీరు మెరుగు పర్చుకోకపోతే నష్టపోతారు
- మంత్రులుగా శాఖపై పట్టుసాధించాలి. పని చేయించుకోవాలి
- జిల్లాలో పార్టీకి నాయకత్వం ఇవ్వాలి..ప్రజల్లోకి వెళ్లాలి
- కొత్తమంత్రుల పనితీరుపై పెదవి విరిచిన సీఎం చంద్రబాబు

2

అమరావతి-నవభూమిబ్యూరో

పాతవారిని పక్కన పెట్టి యువతరం అని కొత్తవారికి మంత్రి పదవుల్లో అవకాశం ఇస్తే వారిలో ఆ వేగం కనిపించడం లేదని సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. శు క్రవారం ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు, ఎంపీలు, పార్టీ జోనల్ ఇన్‌చార్జులతో సుమారు 3గంటలపాటు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రుల పనితీరుపై సీఎం నిశితంగా వ్యాఖ్యానించినట్టు సమాచారం. "నా మంత్రివర్గంలో 24మంది మంత్రులు ఉంటే ఆరుగురు గతంలో మంత్రులుగా చేసినవారు ఉన్నారు. 18మందికి మొదటిసారి అవకాశం వచ్చింది. కొత్తవారికి అవకాశం ఇస్తే ఉత్సాహంగా పరిగెత్తుతారని భావించి.. ఇంతమందికి అవకాశం ఇచ్చాను. కానీ, కొంతమందిలో ఆ వేగం కనిపించడం లేదు. అవకాశం రానివారు.. రావడం లేదని బాధపడుతుంటే, వచ్చినవారు ఆ వేగం ఎందుకు చూపించలేకపోతున్నారు? ప్రజల్లోకి దూసుకు వెళ్లడానికి మీకువచ్చిన అడ్డం ఏమిటి? మీ పనితీరు మెరుగు పర్చుకోకపోతే నష్టపోతారు. మంత్రులుగా శాఖపై పట్టుసా ధించాలి. అధికారులతో పని చేయించుకోవాలి. మీ జిల్లాలో పార్టీకి నాయకత్వం ఇవ్వాలి. ప్రజల్లోకి ప్రభుత్వం చేస్తున్న మంచిని బలంగా తీసుకువెళ్లాలి. నేను గమనిస్తున్నానని గుర్తించండి. వచ్చేసారి సమీక్ష నాటికి మీ పనితీరులో మార్పు కనిపించాలి" అని చంద్రబాబు వ్యాఖ్యానించినట్లు సమాచారం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల స్వల్ప వ్యవధిలోనే అసాధ్యం అనుకొన్న పనులు అనేకం చేశామని చంద్రబాబు తెలిపారు. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో మంత్రులు అలసత్వంతో వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఆగిపోయిన అమరావతిని పట్టాలెక్కించాం. పోలవరం విధ్వంసం చేశారు. అది కూడా పూర్తి కాగలదన్న నమ్మకం కలిగించాం. విశాఖ ఉక్కుకు కేంద్రం సాయం సాధించాం. వచ్చిన మొదటి నెలలోనే పేదల పింఛన్లు పెంచాం. ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నాం. 7 నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. మీలో ఎంత మంది ఈ విషయాలు ప్రజల్లోకి వెళ్లి మాట్లాడుతున్నారు? ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అవగాహన కలిగిస్తున్నారు? మనం చేసిన పనులు చెప్పలేకపోతే ప్రత్యర్థుల దుష్ప్రచారం ప్రజల మనసుల్లోకి వెళ్తుంది" అని

సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు

- కుల సర్వే సమాచారం ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు
- ఎలాంటి అపోహలు వద్దని..అర్హులకు రేషన్ కార్డులు
- కరీంనగర్ జిల్లా ఇందుర్తిలో మీడియాతో మంత్రి పొన్నం
- జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు: పొన్నం ప్రకటన

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీకి ప్రభుత్వం సిద్ధమైంది. ఈ క్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డు అందుతుందన్నారు. కుల సర్వే సమాచారం ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు వస్తాయని, ఇందులో ఎలాంటి అపోహా లు వద్దని రాష్ట్ర ప్రజలకు మంత్రి పొన్నం స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమా మిడి మండలం ఇందుర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 2 కోట్ల 90 లక్షల రేషన్ కార్డులున్నాయని మంత్రి తెలిపారు. గత పదేళ్లుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లైన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుంచి రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని, ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే నమ్మొద్దని, ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక అధికారులను అడిగి తెలుసుకోవాలని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఇక, రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు

వైజాగ్ స్టీల్‌కు రూ.11,440 కోట్ల సాయం

- చారిత్రక నిర్ణయం అన్న ఏపీ సీఎం చంద్రబాబు..!
- వైజాగ్ స్టీల్‌పై వెనక్కి తగ్గిన కేంద్రం
- ప్లాంట్ యథావిధిగా పని చేసేందుకు నిధులు
- నిధులు విడుదల చేస్తున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటన
- ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన సీఎం చంద్రబాబు

2



అమరావతి-నవభూమిబ్యూరో

వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరిస్తామని మూడేళ్లుగా పట్టుబట్టిన కేంద్రం ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. ప్రైవేటీకరణ విషయంలో మనసు మార్చుకుంది. ప్లాంట్ యథావిధిగా పనిచేసేందుకు వీలుగా రూ.11440 కోట్లు కేటాయిస్తూ కేంద్రం నిర్ణ యం తీసుకుంది. దీంతో ఏపీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రం నిర్ణయంపై ఎక్స్ లో సీఎం చంద్రబాబు స్పందించారు. చారిత్రక నిర్ణయం తీసుకున్నారంటూ కేంద్రానికి ధన్యవా దాలు తెలిపారు. ఈ రోజు ఉక్కుతో చెక్కిన ఒక చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుందంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11440 కోట్ల సాయంపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటన చేస్తున్న వీడియోనూ ఈ ట్వీట్‌కు జత చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కేంద్రం స్థిరమైన ప్రయత్నాలకు ప్రతిస్పందనగా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌కు రూ.11140 కోట్లు కేటాయిం చారని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ' దీనిపై ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వ క కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఉక్కు కర్మాగారానికి తన అచంచల మైన మద్దతు కోసం మోడీతో పాటు తాను హామీ ఇస్తున్నానన్నారు. వికసిత్ భారత్ -వికసిత్ ఆంధ్రలో భాగంగా దేశ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన మంత్రి దూరదృష్టికి ఇది దోహదపడుతుందని హామీ ఇస్తున్నట్లు చంద్ర బాబు తెలిపారు. అలాగే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి మద్దతుకు ధన్యవాదాలు తెలిపారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కేవలం కర్మాగారం మాత్రమే కాదని, ఇది ఆంధ్ర ప్రదేశ్ ప్రజల పోరాటాలు, స్ఫూర్తికి స్మారక చిహ్నంగా నిలుస్తుందని చంద్రబాబు తెలిపారు. అందరి హృదయాలలో, ముఖ్యంగా వైజాగ్ ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంద న్నారు. ఇది కేవలం ఎన్నికల వాగ్దానం కాదని, ఇది తాము గౌరవించాలని నిశ్చయించుకున్న లోతైన వ్యక్తిగత నిబద్ధత అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి మంచి రోజులు రానున్నాయి.. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు! అంటూ ట్వీట్ ముగించారు.

సునీల్ బిగుస్తున్న ఉచ్చు!

- వైసీపీ హయాంలో పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు
- అగ్రిగోల్డ్ నకిలీ డిపాజిటర్ల పేరుతో రూ.7.20 లక్షలు స్వాహా
- సాంకేతికత అభివృద్ధి మాటున మరో రూ.75 లక్షలు
- అక్రమ సంపాదనతో వ్యాపారాలు, తరచూ దుబాయ్‌కి
- సీఐడీ మాజీ ఏడీజీ అక్రమాలపై ఏసీబీకి ఆర్ఆర్ఆర్ ఫిర్యాదు

2

అమరావతి-నవభూమిబ్యూరో

వైసీపీ హయాంలో పలు అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలున్న సీఐడీ మాజీ ఏడీజీ పీవీ సునీల్ కుమార్‌కు ఉచ్చు బిగుస్తోంది. నకిలీ డిపాజిటర్లను సృష్టించి అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సిన సొమ్ము రూ.లక్షలు స్వాహా చేశారని, సీఐడీలో సాంకేతికత అభివృద్ధి పేరుతో రూ.75లక్షలు నొక్కేశారని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డీజీకి డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. సునీల్ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలు అందజేశారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వంలో సునీల్ చేసిన అరాచకాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అమాయకులపై అక్రమ కేసులు బనాయించడంతో పాటు సోషల్ మీడియాలో హైకోర్టు న్యాయమూర్తులపై

కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్

హైదరాబాద్-నవభూమి: మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు. ఇవాళ(శుక్రవారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతు బంధు పేరుతో ఏడాదికి రూ.8వేల నుంచి రూ.10 వేలు ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.12 వేలు ఇస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రూ.14వేలు కూడా కాంగ్రెస్ ఇవ్వబోతోందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరాకు రూ.500 బోనస్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రేషన్ కార్డుల ప్రక్రియ కూడా ఈనెల 26వ తేదీ నుంచి ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హౌసింగ్ స్కీంను మర్చిపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తుందని అన్నారు. బీఆర్ఎస్ 2023 ఎన్నికల సమయంలో రైతు రుణమాఫీ ఎత్తివేసిందన్నారు.



ఐటీఈతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఎంవోయూ

సింగపూర్-నవభూమి: విద్యార్థులు, యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి ఉద్యోగ సంసిద్ధులుగా తీర్చిదిద్దేందుకు సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటిఈ) సంస్థతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఎంవోయూ కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటిఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.ఎసింగపూర్ ఐటిఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి, చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా పరిశ్రమలు, ఐటి సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణనిస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ దొరుకుతుంది. ఐటిఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో ఏర్పాటైన యుంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (%ఎఱంబ.ఱఱ%) తన శిక్షకులకు ఐటిఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది. తాజా ఎంఓయు వల్ల సింగపూర్ ఐటిఈ పాఠ్యాంశాలను (కరికులమ్) మనం ఉపయోగించుకునే వీలు కలుగుతుందని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

కల్లు సీసాలో కట్ల పాము ప్రత్యక్షం.. షాకైన బాధితుడు

నాగర్‌కర్నూల్ -నవభూమి: పొద్దంతా కాయకష్టం చేసే కూలీలు.. సాయంత్రానికి కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళుంటారు. అక్కడ ఓ సీసా కల్లు తాగి.. ఇంటికి వెళ్లిపోతారు. అయితే అలా కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళ్లిన ఓ వ్యక్తికి ఊహించని ఘటన ఎదురైంది. తాను తీసుకున్న కల్లు సీసాను తాగేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఆ సీసాలో కట్ల పాము ప్రత్యక్షమైంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ వ్యక్తి తాగిన రెండు బుక్కల కల్లును నోట్లో నుంచి బయటకు ఉమ్మేశాడు. అతనికి ప్రాణాపాయం కూడా తప్పింది. గుటగుట కల్లు తాగి ఉంటే అతను ప్రాణాలు కోల్పోయేవాడు. ఈ ఘటనతో ఆగ్రహం చెందిన స్థానికులు కల్లు దుకాణంపై దాడి చేశారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో గురువారం రాత్రి వెలుగు చూసింది.

అయితే స్థానికులు ఆగ్రహానికి గురైన తర్వాత కూడా ఆ కల్లు దుకాణం యజమాని నిర్లక్ష్యం వహించాడు. జనాలకు కల్లు విక్రయిస్తూ.. బాధితుల మాటలను వినిపించుకోలేదు. తమ ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు నింపే క్రమంలో పరిశుభ్రత పాటించాలని స్థానికులు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

శని, ఆదివారాల్లో.. విశాఖ-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్-నవభూమి: సంక్రాంతి సెలవులు ముగిశాయి. పండుగకు స్వగ్రామాలకు వెళ్లిన నగర వాసులు, ఉద్యోగులు అందరూ హైదరాబాద్‌కు తిరుగు పయాణయ్యారు. దీంతో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విశాఖపట్నం నుంచి చర్లపల్లికి దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతున్నది. ఈ రైళ్లు 18, 19 తేదీల్లో అందుబాటులో ఉండనున్నాయి.

విశాఖ-చర్లపల్లి-భువనేశ్వర్ (08549/08550)

ఈ రైలు 18వ తేదీ రాత్రి 7.45 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరుతుంది. 19వ తేదీ ఉదయం 7 గంటలకు చర్లపల్లికి చేరుతుంది. అదేరోజు ఉదయం 9 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి సాయంత్రం 7.30 గంటలకు విశాఖ చేరుకుంటుంది. 7.50 గంటలకు బయలుదేరి ఈ నెల 20న తెల్లవారు జామున 2.15 గంటలకు భువనేశ్వర్ చేరుతుంది. ఈ రైలు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్లగొండ స్టేషన్లలో ఆగుతుంది.

విశాఖ-చర్లపల్లి-విశాఖ (08509/08510)

ఈ రైలు జనవరి 18న సాయంత్రం 6.20 గంటలకు విశాఖలో బయల్దేరుతుంది. 19న ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. అదేరోజు ఉదయం 10 గంటలకు చర్లపల్లి నుంచి పయణమై రాత్రి 10 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్లగొండ స్టేషన్లలో ఆగుతుంది.

విశాఖ-చర్లపల్లి-విశాఖ (08551/08552)

ఈ రైలు 19న సాయంత్రం 6.20గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి 20న ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. మళ్లీ ఉదయం 10 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి రాత్రి 10 గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్లగొండ స్టేషన్లలో ఆగుతుంది.

నల్గొండ కలెక్టర్ త్రిపాఠి సంచలన నిర్ణయం..

99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్

నల్గొండ-నవభూమి: నల్గొండ కలెక్టర్ త్రిపాఠి సంచలన నిర్ణయం తీసుకున్నారు. నల్గొండ జిల్లా పరిధిలో ఉన్న 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేస్తూ కఠిన నిర్ణయం తీసుకున్నారు. జిల్లా పరిధిలో పని చేస్తున్న 99 మంది పంచాయతీ కార్యదర్శులు.. గత కొన్ని నెలలుగా విధులకు హాజరుకావటం లేదని.. అది కూడా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమలు తీసుకోకుండానే విధులకు గైర్హజరయ్యారని తెలుసుకున్న కలెక్టర్ త్రిపాఠి.. సర్వీస్ బ్రేక్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.సంచలన నిర్ణయాలతో దూసుకెళ్తున్న సీఎం రేవంత్ రెడ్డి సర్కారులో.. అధికారులు కూడా అదే స్పీడుతో.. అంతే కఠిన నిర్ణయాలు తీసుకుంటూ పాలన సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే.. నల్గొండ జిల్లా కలెక్టర్ త్రిపాఠి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేస్తూ.. కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కలెక్టర్ త్రిపాఠి తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నెలల తరబడి విధులకు రాకపోవటం వల్లే కలెక్టర్ త్రిపాఠి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.నల్గొండ జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులు గత కొన్ని నెలలుగా విధులకు హాజరుకావటం లేదు. ఈ విషయం ప్రస్తుతం కలెక్టర్ త్రిపాఠి దృష్టికి చేరటంతో.. రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మొత్తం 99 మంది పంచాతీయ కార్యదర్శులు గతేడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు విధులకు హాజరు కాలేదని తేలింది. పోటీ పరీక్షల పేరుతో నెలల తరబడి విధులకు హాజరుకావట్లేదని తెలిసింది.అయితే.. వీళ్లంతా ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హజరైనట్టు తెలియటంతో.. చర్యలకు ఉపక్రమించారు. విధులకు రాని 99 మంత్రి పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తూ కఠిన నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా.. వీళ్లందరినీ ప్రస్తుతం పని చేస్తున్న చోటు కాకుండా.. మరో చోటికి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.కలెక్టర్ ఉత్తర్వులతో ఆయా పంచాయతీ కార్యదర్శులు కంగుతిన్నారు. కలెక్టర్ త్రిపాఠి తీసుకున్న ఈ నిర్ణయాన్ని పంచాయతీ కార్యదర్శులు వ్యతిరేకిస్తున్నారు. సర్వీస్ బ్రేక్ ఆదేశాలతో భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులు ఉంటాయా అనే ఆందోళన చెందుతున్నారు.నిజానికి ఇన్ని రోజుల పాటు సమాచారం లేకుండా విధులకు దుమ్మా కొట్టే సిబ్బందిని సస్పెండ్ చేయాల్సి ఉంటుందని.. కానీ కలెక్టర్ త్రిపాఠి మాత్రం కేవలం సర్వీస్ బ్రేక్ చేసి.. తిరిగి వాళ్లందరినీ విధుల్లోకి తీసుకున్నారని అధికారులు చెప్తున్నారు.

ఎలా వస్తాయిరా సామీ ఇలాంటి ఐడియాలు..

హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చాలని ప్రభుత్వం, పోలీసులు అన్ని రకాలుగా ప్రయత్నిస్తుంటే.. స్మగ్లర్లు మాత్రం చాప కింద నీరులా డ్రగ్స్‌ను సరఫరా చేస్తూ సైలెంట్‌గా దందా సాగిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ కనీసం అనుమానం కూడా రాకుండా రకరకాల మార్గాల్లో మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఇలా కూడా స్మగ్లింగ్ చేయొచ్చా అని నివ్వెరపోయేలా డ్రగ్స్ తరలిస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.

హైదరాబాద్ డ్రగ్స్ స్మగ్లింగ్

పుష్ప సినిమా చూసి అందులో హీరో స్మగ్లింగ్ చేసే పద్ధతి చూసి.. అందరూ ముక్కున వేలేసుకున్నారు. ఇలా కూడా స్మగ్లింగ్ చేయొచ్చా అనేలా సినిమాలో ఉన్న కొన్ని సీన్లు చూసి.. ఎలా వస్తాయిరా సామీ ఇలాంటి ఐడియాలు అనుకున్నారు. కానీ.. పుష్ప సినిమా రాకముందు నుంచే అలాంటి చావు తెలివితేటలతో అక్రమ రవాణా జరుగుతోంది. సినిమాలో కేవలం ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి చూపిస్తే.. బయట మాత్రం గంజాయి, డ్రగ్స్, డబ్బులు, బంగారం.. ఇలా ఒకటేమిటీ స్మగ్లింగ్ చేసే అవకాశమున్న ప్రతి ఐటెంను.. ఛాన్స్ ఉన్న ఏ మార్గాన్ని వదలకుండా తరలిస్తున్నారు. పోలీసులు దేగ కన్నేసి పట్టుకుని వెలుగులోకి తీసుకొస్తుంటే.. అమ్మ బాబోయ్.. అని ముక్కున వేలేసుకుంటున్నారు.

కొందరు స్మగ్లర్లు ఎంచుకునే మార్గాలు చూస్తుంటే.. పుష్ప సినిమాలో చూపించిన సీన్లు ఎందుకూ పనికిరావు అన్నట్టుగా ఉంటాయి. అచ్చంగా అలాంటి అక్రమరవాణా గుట్టును రాచకొండ పోలీసులు రట్టు చేశారు. నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు పెద్ద మొత్తంలోనే డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు అంతరాష్ట్ర నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 190 గ్రాముల హెరాయిన్, ద్విచక్రవాహనం, మొబైల్స్ సహా ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.23 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

అయితే.. 23 లక్షలంటే కాస్త చిన్న మొత్తమే అయినప్పటికీ.. సరుకును సరఫరా చేస్తున్న విధానం చూస్తే.. "ఎలా వస్తాయిరా సామీ ఇలాంటి ఐడియాలు.. మరీ అందులో పెట్టి ఎలా తరలిస్తున్నార్రా నాయనా.." అని అనకమానరు. నివ్వెరపోయేలా చేసే.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరించారు.రాజస్థాన్‌కు చెందిన మహేష్, మహిపాల్ అనే ఇద్దరు అంతరాష్ట్ర నిందితులు.. హైదరాబాద్‌లో అధిక ధరలకు హెరాయిన్ విక్రయిస్తున్నారని సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. నిందితులిద్దరూ రాజస్థాన్‌కి చెందినవారైనా నేరేడ్‌మెట్ ప్రాంతంలో స్థిరపడ్డారు. వినియోగదారులకు డ్రగ్స్ చేరవేయడంలో రకరకాల మార్గాలు వెతుక్కుంటున్నారు. నిందితులు గ్యాస్ సిలిండర్ రిపేర్లు చేసే వారిగా పనిచేస్తున్నారు. కాగా.. గ్యాస్ రిపేర్‌కి సంబంధించిన పరికరాల్లో ప్యాక్ చేసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. అది కూడా.. ఎవరికీ కొంచెం కూడా అనుమానం రాకుండా.. గ్యాస్ సిలిండర్ వాల్వ్‌లలో ప్యాక్ చేసి విక్రయిస్తుండటం గమనార్హం.కేవలం ఇదే కాదు.. ఓలా, ఊబర్, ర్యాపిడో లాంటి మార్గాల ద్వారా కూడా మాదకద్రవ్యాలను కస్టమర్లకు చేరవేస్తున్నట్టు సీపీ తెలిపారు. 200 గ్రాముల హెరాయిన్ లక్ష రూపాయలకు కొనుగోలు చేసి... దానిని దాదాపు రూ. 23 నుంచి 25 లక్షల వరకు విక్రయిస్తున్నట్టు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన శంషుద్దీన్ అనే డ్రగ్ పెడ్లర్ నుంచి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్టు వివరించారు.2024 నుంచి ఇప్పటి వరకు రాచకొండ పరిదిలో దాదాపు రూ. 88 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్టు సీపీ సుధీర్ బాబు వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామన్నారు. పిల్లలు, యువత ఇలాంటి మత్తు పదార్థాలకు బలికావద్దంటే.. ప్రజల సహకారం కూడా కావాలని కోరారు. డ్రగ్స్ గురించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సీపీ తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాని సీపీ తెలిపారు. కళాశాలల్లోకి వెళ్లి యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

సునీల్ బిగుస్తున్న ఉచ్చు!

(1వపేజీ తరువాయి)అసభ్యకర పోస్టులు పెట్టిన వైసీపీ మూకలను వదిలేసిన సునీల్‌పై పలు ఫిర్యాదులు వచ్చాయి. వీటిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం... విచారణ అధికారులు గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డీజీ హరీశ్ కుమార్ గుప్తాను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై వచ్చిన ఆరోపణలకు సునీల్ కుమార్ ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదని, ఆయనపై అభియోగాలను విచారించి సాధ్యమై నంత త్వరగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో సునీల్ అరెస్టు తప్పదని పోలీసు ఉన్నతస్థాయి వర్గాలు చెబుతున్నాయి.

వైసీపీ హయాంలో సీఐడీ ఏడీజీగా సునీల్ కుమార్ అప్పటి సీఎం జగన్ నిర్ణయాలపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినవారిపై ఏకంగా దేశద్రోహం కేసు నమోదు చేసి కస్టోడియల్ టార్చర్‌కు గురిచేసేవారు. ప్రతిపక్షాలకు చెందినవారు నోరెత్తితే తీవ్రంగా పరిగణించి అర్ధరాత్రి వారి ఇంట్లోకి చొరబడి స్టేషన్‌కు ఎత్తుకొచ్చేవారు. సీఐడీ కస్టడీలో నాటి వైసీపీ ఎంపీ రఘురామరాజును టార్చర్ చేసినవారిలో కామేపల్లి తులసిబాబు కూడా ఉన్నారన్న ఆరోపణలపై ఇటీవల పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. విచారణ సందర్భంగా తులసిబాబు కీలక అంశాలు వెల్లడించినట్లు తెలిసింది. అందులో సునీల్ అక్రమాల గురించిన వివరాలు కూడా ఉండటంతో వాటిని నిర్ధారించుకున్న పోలీసులు ప్రభుత్వానికి సమాచారం అందించారు. దీంతో ఇప్పటికే సీఐడీ మాజీ ఏడీజీపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం... రఘురామ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని సునీల్‌పై చర్యలకు సిద్ధమవుతోంది.

సునీల్ కుమార్ సీఐడీ ఏడీజీగా ఉన్న సమయంలో ఆ విభాగంలో సాంకేతికత పరిజ్ఞానం అభివృద్ధి కోసం గుజరాత్‌కు చెందిన కంపెనీతో రూ.కోటిన్నరకు ఒప్పందం కుదిరింది. ఆ కంపెనీ ఏపీకి చెందిన వ్యక్తికి సబ్ కాంట్రాక్టు ఇచ్చింది. పని పూర్తిచేసిన తర్వాత బిల్లు కోసం సదరు కాంట్రాక్టర్ సునీల్ కుమార్‌ను కలిశారు. వెంటనే ఆయన ఫోన్ తీసుకుని 'నీకు బిల్లు కావాలా.? డ్రగ్స్ సరఫరా చేస్తున్నావనే కేసు కావాలా?' అంటూ బెదిరించారు. బిత్తరపోయిన సబ్ కాంట్రాక్టర్ తనను వదిలేస్తే చాలని వేడుకున్నారు. అయితే ఎప్పటికైనా రికార్డులో ఉండాలని వేరే మార్గంలో ఆయన వద్ద రూ.75లక్షలు తీసుకుని అధికారికంగా అతని ఖాతాలో జమ చేశారు. దీనిపై సమాచారం సేకరించిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఆ మొత్తం ఎవరెవరి ఖాతాలకు చేరాయో ఆధారాలతో సహా ఏసీబీకి అందజేశారు. ఐపీఎస్ అధికారిగా పనిచేస్తూ తరచూ దుబాయ్‌కి వెళ్లిన సునీల్ కుమార్ బినామీలతో కలసి కుమారుల పేరిట అక్కడ వ్యాపారాలు చేస్తున్నట్లు ఏసీబీకి రాసిన లేఖలో రఘురామ పేర్కొన్నారు. ఆయన బ్యాంకు లావాదేవీలు, ప్రయాణ వివరాలను సమర్పించారు. 'సునీల్ కుమారులకు వ్యాపారాలు చేసేందుకు డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఆ వ్యాపార వివరాలు ప్రభుత్వానికి తెలియజేశారా?' అనే అనుమానాలు లేవనెత్తారు. హైదరాబాద్ శివారులో అగ్రిగోల్డ్ భూమిని వేలంలో కొనుగోలు చేసిన వ్యక్తుల్ని సైతం తులసిబాబు గ్యాంగ్‌తో సునీల్ బెదిరించి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. బాపట్ల జిల్లా రామకూరులో 96మంది నకిలీ డిపాజిటర్ల ఖాతాల్లో అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లించాల్సిన సొమ్ము రూ.7.20లక్షలు డిపాజిట్ చేయించారని, ఆ తర్వాత వారిని బెదిరించి విత్‌డ్రా చేసుకున్నట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయా ఖాతాల వివరాలతో పాటు ఫోన్ నంబర్లు సైతం అందజేశారు. ఈ

1న కేంద్ర బడ్జెట్

(1వపేజీ తరువాయి)విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది. గతేడాది బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75,000కు కేంద్రం పెంచింది. ఈ మొత్తాన్ని మరింత పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లేదంటే, కొత్త పన్ను విధానంలో ఉన్న ప్రస్తుత ట్యాక్స్ శ్లాబులను సవరించే అవకాశం కూడా ఉంది. కొత్త పన్ను విధానంలో రూ.12-15 లక్షలు ఆర్జిస్తున్న వారికి ప్రస్తుతం 20 శాతం పన్ను వర్తిస్తోంది. ఈ శ్లాబును రూ.12 లక్షల నుంచి రూ.18 లక్షలకు లేదా రూ.20 లక్షలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది.

మంత్రులపై గుస్సా!

(1వపేజీ తరువాయి) మంత్రుల పనితీరుపై విలసీసీ తన సొంత రిపోర్టు తెప్పించుకొని రిపోర్టు ఆధారంగా ఒక్కో మంత్రిని ప్రశ్నించినట్లుగా కూడా వినిపించింది.

మంత్రుల పనితీరుపై కేసీ వేణుగోపాల్ క్లాస్ తీసుకున్నట్టు ప్రచారం జరుగుతున్నది. సొంత సామ్రాజ్యం నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ సందర్భంగా ఒక్కో మంత్రిపై వచ్చిన ఫిర్యాదులను ప్రస్తావించడంతోపాటు సిరియస్‌గా కౌన్సెలింగ్ ఇచ్చినట్లు వినికిడి.

ఐటీఈతో కీలక ఒప్పందం

(1వపేజీ తరువాయి)సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్విందర్ సింగ్, ఐటీఈ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం మేరకు సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం త్వరలోనే హైదరాబాద్‌లో పర్యటించనుంది.

సర్వే ఆధారంగానే కొత్త రేషన్ కార్డులు

(1వపేజీ తరువాయి)ఇందుర్తి మండలం కూడా ఏర్పడుతుందని మంత్రి పొన్నం తెలిపారు. కాగా, జనవరి 26 నుంచి రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డుల జారీకి కసరత్తులు వేగంగా జరుగుతున్నాయి.

కొత్తదనమేదీ?

(1వపేజీ తరువాయి)చంద్రబాబు అన్నారు.

కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల సంతృప్తిలో ఏ జిల్లాలో పరిస్థితి ఎలా ఉందో చంద్రబాబు చెప్పారు. కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లాలు మొదటి మూడు స్థానాల్లోనూ, కడప, అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి చివరి మూడుస్థానాల్లో ఉన్నాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలను వినియోగించుకోవ డంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు ఆయన మార్కులిచ్చారు. మంత్రుల్లో ఫరూక్ చివరిస్థానంలో ఉన్నారు. "సామాజిక మాధ్యమాల వినియోగం పెంచుకోవాలి. మీకు ప్రత్యేకంగా ఉద్యోగులను, పీఆర్వోలను ఇచ్చాను. అయినా కొంతమంది ఇంకా వెనకబడే ఉన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఐటీ రంగంలో పనిచేసి వచ్చారు. ఆయన ర్యాంక్ కూడా సంతృప్తికరంగా లేదు. ఈసారి నాకు మీ నుంచి మంచి ఫలితాలు కనిపించాలి" అని చంద్రబాబు అన్నారు.

ఇన్‌చార్జి మంత్రులకు మరిన్ని బాధ్యతలు

జిల్లా ఇన్‌చార్జి మంత్రులకు మరిన్ని బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సీఎం తెలిపారు. "మీ జిల్లాల్లో పార్టీ, యంత్రాంగాన్ని సమన్వయం చేసే బాధ్యత మీదే. ఊరికే డీడీఆర్సీ సమావేశాలకు హాజరై తిరిగి రావడం కాకుండా జిల్లాల్లో రాజకీయ పరిస్థితిపై పట్టుపెంచుకోండి. అవసరమైతే మండలస్థాయి వరకు వెళ్లండి. కొత్త ఎమ్మెల్యేలు చాలా తప్పులు చేస్తున్నారు. వారికి ఏది తప్పో చెప్పండి. మీకు మొహమాటం ఉంటే నాకు చెప్పండి. నేను ఏ సమయంలో ఫోన్ చేసినా.. బాధ్యత అప్పగించినా నాకు వెంటనే ఫలితం కనిపించాలి. జిల్లాల్లో ఇన్‌చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, కలెక్టర్ ఒక బృందంగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి" అని సూచించారు. రేషన్ షాపుల విషయం కోర్టుకు వెళ్లిందని, ఈలోపు ఇన్‌చార్జులను నియమిస్తామని తెలిపారు. ఇకనుంచి పార్టీకి ఎక్కువ సమయం ఇస్తానని, ఈ విషయంలో తేడాను త్వరలోనే చూస్తారని చంద్రబాబు చెప్పారు.

నేను కఠినంగా ఉండేదాకా..!

సీఎం చంద్రబాబు నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఇద్దరు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు గంటి హరీశ్, అంబికా లక్ష్మీనారాయణ తదితరులు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. "కమిటీ మీటింగులు, ఇతర పనులు పార్టీ పని కంటే మీకు ఎక్కువా? నే

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్ శనివారం 18 జనవరి 2025

ఎలక్ట్రిక్ కారు ఈ-విటారాను ఆవిష్కరించిన మారుతీ సుజుకీ

న్యూఢిల్లీ- నవభూమి: మారుతీ సుజుకీ కంపెనీ ఇవాళ ఎలక్ట్రిక్ కారు ఈ-విటారాను ఆవిష్కరించింది. తొలిసారి మారుతీ కంపెనీ బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాన్ని లాంచ్ చేసింది. ఈ కారును సుమారు వంద దేశాలకు ఎగుమతి చేయనున్నది. ఢిల్లీలోని భారత్ మొబిలిటీ ఆటో షోలో ఈ-విటారా మోడల్‌ను రిలీజ్ చేశారు. ఈ నేపథ్యంలో సుజుకీ మోటారు ప్రెసిడెంట్ తోషిహిరో సుజుకీ మాట్లాడుతూ.. ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ మోడల్‌ను.. యురోప్,జపాన్‌తో పాటు వేర్వేరు

ప్రాంతాలకు ఎగుమతి చేయనున్నట్లు చెప్పారు.మారుతీ సుజుకీ ఇండియా కంపెనీలో 58 శాతం వాటా సుజుకీ మోటార్ కార్పొరేషన్‌కు ఉన్నది. అయితే ఈ మోడల్ కార్ల ఉత్పత్తి కోసం ఇండియాను హబ్‌గా మార్చుకోవాలని ఆ కంపెనీ భావిస్తున్నది. గుజరాత్‌లోని మారుతీ సుజుకీ ప్లాంట్‌లో ఈ-విటారా కార్లను ఉత్పత్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ-విటారాలో రెండు బ్యాటరీల ఆప్షన్ కల్పించారు. 49%ఎఔ్ప , 61ఎఔ్ప% బ్యాటరీలు దీంట్లో ఉంటాయి. సింగిల్ ఛార్జ్‌తో ఇది సుమారు 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు.

డ్రాగన్ కంట్రీకి తప్పని టెన్షన్..

న్యూఢిల్లీ- నవభూమి: డ్రాగన్ దేశం ఇబ్బందుల్లో పడింది. ప్రపంచంలో రెండో స్థానంలో ఉన్న చైనాను ఇప్పుడు మరో సమస్య తీవ్రంగా వేధిస్తోంది. ఆ సమస్య నుంచి బయటపడేందుకు ఇప్పటికే ఆ దేశం నానా ప్రయత్నాలు చేసింది. అయినప్పటికీ ఫలితాలు కనిపించడం లేదు. ఒకప్పుడు ప్రపంచంలో జనాభాలో చైనా టాప్ ప్లేసులో కొనసాగింది. కానీ.. ఇప్పుడు అదే దేశం జనాభా వృద్ధిలో కొట్టుమిట్టాడుతోంది. జనాభా వృద్ధి లేక నానాటికీ పరిస్థితి దిగజారిపోతోంది. వరుసగా మూడో ఏడాది కూడా చైనా జనాభా తగ్గిపోవడం మరింత ఆందోళనకు గురిచేసింది. 2024 సంవత్సరం చివరి నాటికి చైనాలో 140.8 కోట్ల జనాభా ఉండేది. 2023తో పోలిస్తే 13.90 లక్షల మేర జనాభా తగ్గిపోయింది. అయితే.. ఈ గణాంకాలను సైతం చైనా ప్రభుత్వం శుక్రవారం అధికారికంగా రిలీజ్ చేసింది. ఏటా జనాభా తగ్గుతుండడంతో ఇది చైనాకు ప్రతికూల అంశంగా ఆర్థిక రంగ నిపుణులు అంటున్నారు. ఇప్పటికే చైనాలో వృద్ధుల జనాభా పెరుగుతోందని, పనులు చేయగలిగే సామర్థ్యం ఉన్న వారి సంఖ్య తగ్గుతోందని, యువత సంఖ్య పూర్తిగా తగ్గుముఖం పడుతోందని వారు అంటున్నారు. ఫలితంగా జనాభా తగ్గిపోతున్న జపాన్, దక్షిణ కొరియా, హాంకాంగ్, తూర్పు ఐరోపా దేశాల జాబితాలో చైనా సైతం చేరిపోయింది. చైనాలో ప్రతి 104 మంది పురుషులకు 100 మంది మహిళలు మాత్రమే ఉన్నారు. ఈ లెక్కలు చైనా ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసినప్పటికీ.. ఈ లెక్కలు వాస్తవికతకు దూరమని పలువురు అంటున్నారు. పురుష, మహిళ జనాభాలో వ్యత్యాసం ఇంకా చాలా వరకు ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చైనా జనాభాలో ఐదింట ఒకవంతు లేదంటే 22 శాతం మంది 60 ఏళ్లకు పైబడిన వారే ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నారు. ప్రధానంగా 31.30 కోట్ల మంది వృద్ధులు ఉన్నారని లెక్కల్లో తేలింది. 2035 నాటికి ఈ వయో పరిమితికి చేరుకునే వారి సంఖ్య జనాభాలో 30 శాతం మించుతుందని అంచనాలు వెల్లడిస్తున్నాయి. 2023తో పోలిస్తే 2024లో చైనాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి దాదాపు కోటి మంది పట్టణాలు, నగరాలకు వలస వెళ్లినట్లు నివేదికలో స్పష్టం చేశారు. అలాగే.. చైనాలో పట్టణీకరణ రేటు 67 శాతంగా ఉందని తెలిపింది. %ూశ్రీంశీ =ఘుసు% – ఉత్తరప్రదేశ్ ఎంపీతో టీమ్ ఇండియా క్రికెటర్ వివాహం! చైనా దేశంలో ప్రజల జీవన వ్యయం బాగా పెరిగింది. దీంతో చాలా మంది యువత త్వరగా పెళ్లి చేసుకునేందుకు ఆసక్తి చూపడం లేదని వాస్తవం. సరైన ఆదాయమార్గాలు లేకపోవడంతో పెళ్లయిన వారు సైతం పిల్లలను కనేందుకు సాహసం చేయడం లేదని తెలుస్తోంది. అందుకే చైనాలోని వృద్ధుల సగటు ఆయుర్దాయం బాగా పెరిగినట్లు అంచనాలు వెల్లడిస్తున్నాయి. ఇక ఇదే సమయంలో జననాల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఫలితంగా ఆ ప్రభావం దేశ జనాభా తగ్గుదలపై పడింది. ఒక దేశ ఆర్థిక శక్తిని ముందుకు నడిపించడంలో అత్యంత కీలక పాత్ర పోషించేది పనిచేసే యువకులే. జనాభా అండతోనే ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తిగా చైనా ఎదిగింది. అలాంటి దేశానికి ఇప్పుడు జనాభా తగ్గుదల శాపంగా మారింది. గతంలో జనాభా పెరుగుదలను కట్టడి చేసేందుకు ఒక బిడ్డనే కనాలని నిబంధనను విధించింది. కానీ.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ నిబంధనను ఎత్తేసింది. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా జనాభా పెరుగుదలపైనే ఆ దేశం దృష్టి పెట్టింది. ఎక్కువ మంది పిల్లల్ని కనేందుకు దంపతులకు ప్రోత్సాహకాలను సైతం ప్రకటించింది. మరోవైపు.. గత సంవత్సరం అక్టోబర్ – డిసెంబర్ త్రైమాసికంలో చైనా ఆర్థిక వ్యవస్థ 5.4 శాతం వృద్ధి రేటును సాధించినట్లు అక్కడి ప్రభుత్వం తెలిపింది. దేశంలోని కంపెనీలకు ఉద్దీపన ప్యాకేజీలు ఇవ్వడం, ఎగుమతుల జోరు ఉండడంతో ఇది సాధ్యపడింది. డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపట్టగానే చైనా సరుకులపై పన్నులు పెంచుతారనే ఆందోళన నేపథ్యంలో ఈ మూడు నెలల వ్యవధిలో భారీగా ఎగుమతులు జరిగాయి.

ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్: అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ- నవభూమి: ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు.కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్ అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

రష్యా తరుపున యుద్ధంలో పోరాడి 12 మంది భారతీయులు మృతి.. 16 మంది మిస్సింగ్

న్యూఢిల్లీ-నవభూమి: ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా తరుపున పోరాడిన భారతీయుల్లో 12 మంది మరణించారు. మరో 16 మంది ఆచూకీ తెలియడం లేదు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ విషయాన్ని నిర్ధారించింది. యుద్ధంలో మరణించిన భారతీయుల మృతదేహాలను, గాయపడిన వారిని దేశానికి రప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించింది. ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యా తరుపున ఫైట్ చేసిన కేరళకు చెందిన బినిల్ బాబు మరణించాడు. గాయపడిన మరో భారతీయుడు జైన్ టికె, మాస్కోలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కాగా, తాజా మరణాల నేపథ్యంలో ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరుపున పోరాడుతున్న భారతీయులపై విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందించింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు 126 మంది భారత పౌరులు రష్యా సైన్యంలో పని చేశారని తెలిపారు. 96 మందిని రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేయడంతో వారు దేశానికి తిరిగివచ్చినట్లు చెప్పారు.మరోవైపు రష్యా సైన్యంలో చేరిన వారిలో 12 మంది భారతీయ పౌరులు మరణించారని రణధీర్ జైస్వాల్ తెలిపారు. ప్రస్తుతం రష్యా ఆర్మీలో 18 మంది భారతీయులు మిగిలి ఉన్నట్లు చెప్పారు. అయితే వీరిలో 16 మంది ఆచూకీ తెలియడం లేదని అన్నారు. వారు తప్పిపోయినట్లుగా రష్యా పేర్కొన్నదని వివరించారు. మిగిలిన భారతీయులను రష్యా ఆర్మీ నుంచి డిశ్చార్జ్ చేసి త్వరగా స్వదేశానికి పంపాలని ఆ దేశాన్ని భారత్ కోరిందన్నారు.

మరో వ్యక్తి కారులో భార్యను చూసిన భర్త.. ఆ తర్వాత ఏం జరిగిందంటే?

న్యూఢిల్లీ-నవభూమి: ఒక వ్యక్తితో కలిసి అతడి కారులో ఉన్న భార్యను ఆమె భర్త చూశాడు. ఆ కారును అడ్డుకుని ఆపేందుకు ప్రయత్నించాడు. అయితే ప్రియురాలి భర్తను కారు బానెట్‌పై అతడు ఈడ్చుకెళ్లాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. మహీర్‌తో కలిసి అతడి కారులో భార్య ఉండటాన్ని సమీర్ అనే వ్యక్తి చూశాడు. తన బైక్‌తో ఆ కారును అడ్డుకుని ఆపడానికి ప్రయత్నించాడు.

కాగా, మహీర్ తన కారును ఆపలేదు. డ్రైవ్ చేయడంతో కారు ముందున్న సమీర్ బానెట్‌పై పడ్డాడు. దానిని పట్టుకుని వేలాడుతున్న అతడ్ని కొంతదూరం వరకు ఈడ్చుకెళ్లాడు. పలువురు వాహనదారులు ఇది గమనించారు. కారును ఆపమని డ్రైవర్‌కు సూచించారు. అతడు లెక్కచేయకపోవడంతో తమ వాహనాల్లో వెంబడించి కారును అడ్డుకున్నారు.అనంతరం మహీర్‌తో సమీర్ ఘర్షణకు దిగాడు. కారు బానెట్‌పై తనను ఈడ్చుకెళ్లడంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో మహీర్‌ను అరెస్ట్ చేశారు. అతడి కారును స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కొందరు వాహనదారులు రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

గర్భిణీలకు రూ.21,000, మహిళలకు నెలకు రూ.2,500.. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ హామీలు

న్యూఢిల్లీ-నవభూమి:దేశ రాజధాని ఢిల్లీలో ఫిబ్రవరి 5న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ హామీలు గుప్పించింది. గర్భిణీలకు రూ.21,000, మహిళలకు నెలకు రూ.2,500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఎన్నికల హామీలకు సంబంధించిన 'సంకల్ప్ పత్రాన్ని' బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని తెలిపారు. తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఈ స్కీమ్‌ను ఆమోదిస్తామని చెప్పారు. అలాగే గర్భిణీలకు రూ.21,000 అందుతుందని అన్నారు.

లక్షల లీటర్ల లిక్కర్, బీరు... సంక్రాతి వేళ పాత రికార్డులు చెరిపేశారు!

న్యూఢిల్లీ- నవభూమి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది జరిగిన స్థాయిలో.. సంక్రాంతి సంబరాల్లో కోడిపందేలు, గుండాట, మరికొన్ని జూదక్రీడలతో పాటు మద్యం ఏరులై పారిన వ్యవహారం ఇటీవల కాలంలో ఏనాడు జరగలేదనే చర్చ నడిచిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా... పండుగ వేళ కోడి పందేల ప్రాంగణాల్లోనే మద్యం అందుబాటులో ఉంచడంతో మందుబాబులు చెలరేగిపోయారని అంటున్నారు. సంక్రాతి సందర్భంగా ఏపీలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పండుగ మూడు రోజుల్లోనూ మందుబాబులు సరికొత్త రికార్డులు సృష్టించారని అంటున్నారు. ఇందులో భాగంగా... భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజుల్లో కలిపి సుమారు రూ.400 కోట్ల విలువైన మద్యాన్ని ఊదేశారని అంటున్నారు. ! ప్రధానంగా... సంక్రాంతి, కనుమ రెండు రోజుల్లో సరాసరిన రోజుకు రూ.150 కోట్ల మేర అమ్మకాలు జరిగాయని అంటున్నారు. దీంతో.. ఈ పండుగ వేళ మందుబాబుల సంబరాలు అంబరాన్ని అంటినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో.. ఒక్క ఉమ్మడి విశాఖ జిల్లాలోనే సుమారు రూ.52 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయని అంటున్నారు. వాస్తవానికి ఏపీలో సాధారణ రోజుల్లో రోజుకు సగటున రూ.80 కోట్ల మద్యం అమ్మకాలు జరుగుతాయని.. అయితే సంక్రాంతి ఎఫెక్ట్ తో మూడు రోజుల్లోనూ మొత్తం రూ.160 కోట్లు అదనంగా అమ్ముడైందని చెబుతున్నారు. ఇందులో భాగంగా... ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకూ 2.29 లక్షల కేసుల బీర్లు, 6.99 లక్షల లిక్కర్ కేసులు అమ్ముడయ్యాయి! . నడిరోడ్డుపై కొట్టుకున్న కార్యకర్తలు మరోపక్క... ఏపీ ఆర్థిక రాజధాని విశాఖలోనూ మద్యం అమ్మకాలు జోరు జోరుగా సాగాయని చెబుతున్నారు. అక్కడ రెగ్యులర్ రోజుల్లో రూ.6 నుంచి 8 కోట్ల వరకూ అమ్మకాలు జరుగుతాయని అంటున్నారు. అయితే... 12, 13 తేదీల్లో రూ.28 కోట్లు 16న మరో రూ.24 కోట్లు అమ్మకాలు జరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే... సరాసరి రోజుకు రూ.17 కోట్ల చొప్పున పండుగ మూడు రోజులూ రూ.52 కోట్ల వరకూ విక్రయాలు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఒక్క జీవీఎంసీ పరిధిలోనే మూడు రోజుల్లో రూ.24 కోట్ల అమ్మకాలు జరిగినట్లు చెబుతున్నారు. దీంతో... గతంలో సంక్రాంతికి ఎప్పుడూ ఈ స్థాయిలో అమ్మకాలు జరగలేదనే కామెంట్లు ఎక్సైజ్ శాఖ నుంచి వినిపిస్తున్నాయి!

ఉత్తరప్రదేశ్ ఎంపీతో టీమ్ ఇండియా క్రికెటర్ వివాహం!

న్యూఢిల్లీ-నవభూమి:ఒకే ఓవర్లో వరుసగా ఐదు సిక్స్ లు కొట్టి అనూహ్యంగా వెలుగులోకి వచ్చిన ఆ క్రికెటర్ ఫేట్ మారిపోయింది.. అతడి తండ్రి గ్యాస్ డెలివరీ ఏజెంట్. కొడుకు మాత్రం క్రికెట్ లో రాణిస్తూ టీమ్ ఇండియా స్థాయికి వచ్చాడు. దిగ్గజ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ స్థాయిలో ఫినిషర్ గా పేరు తెచ్చుకుంటున్నాడు. ఇప్పటికే టీమ్ ఇండియా తరఫున టి20ల్లో స్థానాన్ని ఖాయం చేసుకున్న అతడు భవిష్యత్ లో వన్డేలకూ ఎంపికవుతాడని భావిస్తున్నారు. ముహూర్తాలకు వేళయింది. ఇప్పుడు పెళ్లిళ్ల సీజన్ వచ్చేసింది. వచ్చే రెండు నెలలు మంచి ముహూర్తాలు ఉన్నట్లున్నాయ్. ఈ నేపథ్యంలోనే టీమ్ ఇండియా డాషింగ్ బ్యాటర్ రింకూ సింగ్ పెళ్లి పీటలు ఎక్కుతున్నాడు. టి20ల్లో మంచి ఆటగాడిగా ఎదుగుతున్న రింకూ.. ఈ నెల 22 నుంచి ఇంగ్లండ్ తో జరగనున్న ఐదు మ్యాచ్ ల సిరీస్ కు ఎంపికయ్యాడు. తుది జట్టులోనూ అతడికి చోటు దక్కే అవకాశం ఉంది. కాగా, రింకూ ఉత్తరప్రదేశ్ కు చెందినవాడు. అతడికి తాజాగా సమాజ్ వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్ తో నిశ్చితార్థం జరిగింది. సరోజ్.. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మచ్లిషహర్ లోక్ సభ నియోజకవర్గం నుంచి గెలిచారు. దేశంలోని అతి పిన్న వయు మహిళా ఎంపీల్లో ఈమె ఒకరు. కాగా, రింకూ-ప్రియా నిశ్చితార్థం అత్యంత నిరాడంబరంగా జరిగింది. టీమ్ ఇండియా తరఫున 2 వన్డేలు, 30 టి20లు ఆడిన రింకూ త్వరలో జరిగే చాంపియన్స్ ట్రోఫీకీ ఎంపికయ్యే ఆటగాళ్ల జాబితాలో ఉన్నాడు. కొసమెరుపు: టీమ్ ఇండియా టెస్టు, వన్డే జట్టు సభ్యుడైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా భార్య రవీబా జడేజా గుజరాత్ లో బీజేపీ తరఫున ఎమ్మెల్యే. ఇప్పుడు రింకూ భార్య సమాజ్ వాదీ పార్టీ ఎంపీ.

కుంభమేళాలో రుద్రాక్షలు విక్రయిస్తున్న ఈ మహిళ అందానికి అందరూ ఫిదా.. ఆ కళ్లు చూశారా!

ప్రయాగ్‌రాజ్-నవభూమి:ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లలో భక్తులు వస్తున్నారు. అలాగే ఆ రాష్ట్రానికి చెందిన అనేక మంది స్థానిక ప్రజలు అక్కడే ఉంటూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇలాగే వ్యాపారం చేసుకుంటున్న ఓ మహిళ.. ప్రస్తుతం సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారింది. తన అందమైన ముఖంతో పాటు చిన్ని చిన్ని పిల్లి కళ్లను చూస్తున్న నెటిజెన్ల అంతా ఆమె అందానికి ఫిదా అయిపోతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు వెళ్తున్నారు. ముఖ్యంగా ఎక్కువ మంది బాబాలు, సన్యాసులు, సాధువులు అక్కడకు వెళ్తుండగా.. విదేశీయులు సైతం పుణ్య స్నానాల కోసం ప్రయాగ్‌రాజ్ చేరుకుంటున్నారు. అయితే ఇక్కడికి వచ్చే భక్తులకు అవసరపడే వస్తువులు అమ్ముతూ.. ఆ రాష్ట్ర ప్రజలు చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇలాగే రుద్రాక్షలు అమ్ముతూ వ్యాపారం చేసుకుంటున్న ఓ మహిళ ఇప్పుడు సోషల్ మీడియా సెన్సేషన్‌గా మారింది. ముఖ్యంగా ఆమె అద్భుతమైన కళ్లతో అందరినీ మాయ చేస్తోంది. మరి ఆమె ఎవరో మనం ఇప్పుడు తెలుసుకుందాం.ముఖ్యంగా ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ఎక్కువ మంది ఆధ్యాత్మికత చింతనతోనే వెళ్తుంటారు. దేవుడిని దర్శించుకుని.. పవిత్ర గంగానదిలో పుణ్య స్నానం ఆచరించాలని చూస్తుంటారు. ఈక్రమంలోనే అనేక మంది ప్రసిద్ధ బాబాలు, సన్యాసులు అక్కడకు వస్తూ హైలెట్ అవుతుంటారు. కానీ అక్కడే ఉండి రుద్రాక్షలు అమ్ముకుంటున్న ఓ సాధారణ మహిళ.. కుంభమేళాకు సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. ముఖ్యంగా తన అద్భుతమైన అందంతో అందరినీ కట్టిపడేస్తోంది. ప్రయాగ్‌రాజ్ వెళ్లిన ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్.. ఆమెను చూశాడు. వెంటనే ఆమెను వీడియో తీస్తూ.. అనేక ప్రశ్నలు అడిగాడు. పొడవాటి జుట్టు, సంప్రదాయ బట్టల్లో మెరుస్తున్న ఈ అమ్మాయికి... అందమైన పిల్లి కళ్లు ఉండగా.. మీరు చాలా బాగున్నారంటూ చెప్పాడు. డస్కీ స్కిన్‌తో ఎండలో మెరిసిపోతున్న ఈ ముద్దుగుమ్మ చుట్టూ అనేక మంది చేరడం చూసి మీ అందానికి ఫిదా అయ్యే వీరంతా వచ్చారంటూ వివరించాడు. ఆ తర్వాత మీరు ఎక్కడి నుంచి వచ్చారంటూ ఆమెని ప్రశ్నించగా.. నవ్వుతూనే ఇండోర్ నుంచి వచ్చినట్లు ఆమె సమాధానం చెప్పింది. ఆపై మీకు ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ఉందా అని అడగ్గా.. అదే చిరు నవ్వుతో ఉందని తెలిపింది.

కుంభమేళాలో కండల బాబా.. ఫిదా అవుతున్న జనం



ప్రయాగ్‌రాజ్-నవభూమి: యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్‌కు.. రకరకాల సాధువులు హాజరవుతున్నారు. అనేక సాధు గ్రూపులు అక్కడ క్యాంపులు కూడా ఏర్పాటు చేశాయి. అయితే ఓ విదేశీ సాధువు కూడా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఆత్మ ప్రేమ్ గిరి మహారాజ్ అనే సాధువు అందర్నీ తన లుక్స్‌తో స్టన్ చేస్తున్నాడు. మస్క్యూలార్ బాబా.. కండల బాబా(గా ఆయన్ను అందరూ పిలుస్తున్నారు.ఏడు అడుగుల ఎత్తు ఉన్న ఆ బాబా.. కాషాయం దుస్తుల్లో చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నాడు. మెడలో, చేయిల చుట్టూ రుద్రాక్షలు చుట్టి.. గంభీరమైన లుక్ ఇస్తున్నాడు. ఆధునిక యుగానికి చెందిన పరుశరాముడు అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. హిందూ మత పౌరాణికాల్లో పరుశరాముడికి ప్రత్యేక గుర్తింపు ఉన్నది. యోధుడి లక్షణాలు ఉన్నట్లు అతని శరీర నిర్మాణం ఉన్నది.వాస్తవానికి గిరి మహారాజ్‌ది.. రష్యా. 30 ఏళ్ల క్రితమే ఆయన హిందూ మతాన్ని స్వీకరించారు. అప్పటి నుంచి ఆ మత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకప్పుడు ఈయన టీచర్‌గా చేశారు. ప్రొఫెషనల్ కెరీర్‌ను వదిలేసిన ఆయన.. ఆధ్యాత్మిక మార్గాన్ని ఎన్నుకున్నారు. ప్రస్తుతం గిరి మహారాజ్ బాబా నేపాల్ ఉంటున్నాడు. జునా అకాడాలో సభ్యుడిగా కూడా ఉన్నాడు. హిందూ ధర్మ ఆచారాల్లో జునా అకాడాకు విశిష్టమైన స్థానం ఉన్నది.అయితే ఓ యూజర్ ఆ కండల బాబాకు చెందిన ఫోటోను తన ఇన్‌స్టాలో పోస్టు చేశాడు. ఖతర్నాక్ ఫిజిక్‌తో ఆకట్టుకుంటున్న ఆ బాబా ఫోటోకు తెగ లైక్‌లు వచ్చేస్తున్నాయి. హర్ హర్ మహాదేవ్ అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు.

కర్ణాటకలో మరో బ్యాంకులో భారీ చోరీ.. కలకలం సృష్టిస్తున్న వరుస దోపిడీలు

బెంగళూరు-నవభూమి: కర్ణాటకలో వరుస చోరీలు కలకలం రేపుతున్నాయి. నిన్న బీదర్‌లో ఏటీఎం సెంటర్‌కు డబ్బులు తరలిస్తున్న సెక్యూరిటీ గార్డుపై కాల్పులు జరిపి రూ. 93 లక్షలు ఎత్తుకెళ్లిన ఘటన మరువకముందే తాజాగా దక్షిణ కన్నడ జిల్లాలోని ఉల్లాల్ పట్టణంలో పట్టపగలే బ్యాంకులో దోపిడీకి పాల్పడ్డారు. కో ఆపరేటివ్ బ్యాంకులో చొరబడ్డ ఐదుగురు దొంగల ముఠా.. భారీగా బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. ఫియట్ కారులో వచ్చిన దుండగులు తుపాకులతో బ్యాంకు సిబ్బందిని బెదిరించి ఈ చోరీకి పాల్పడ్డారు. రూ. 15 కోట్ల విలువైన బంగారం, రూ. 5 లక్షల నగదును దొంగలు అపహరించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.బ్యాంక్ దోపిడీ అనంతరం మంగళూరు వైపు దొంగలు పరారైనట్లు స్థానికులు తెలిపారు. ఇక వారిని వెంబడించేందుకు స్థానికులు ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఎందుకంటే దొంగలు తమపై కాల్పులు జరుపుతారేమోనన్న భయంతో ముందడుగు వేయలేకపోయారు. మంగళూరు పోలీసులు అప్రమత్తమై వాహనాలను తనిఖీ చేస్తున్నారు.హైదరాబాద్ అఫ్జల్‌గంజ్‌లో బీదర్‌కు చెందిన ఇద్దరు దొంగలు తుపాకీతో కాల్పులు జరిపి బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. కాల్పుల్లో గాయపడ్డ బస్సు డ్రైవర్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బీదర్‌లోని శివాజీ చౌక్‌లో గురువారం ఉదయం ఏటీఎం కేంద్రంలో నగదు డిపాజిట్ చేసేందుకు వెళ్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఇద్దరు దుండగులు తుపాకీతో కాల్పులు జరిపి, వారి దగ్గర నుంచి రూ.93 లక్షలు లాక్కుని పరారయ్యారు.కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు, మరో వ్యక్తి మృతి చెందారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు హైదరాబాద్ వచ్చిన దుండగులు 3 గంటల పాటు అఫ్జల్‌గంజ్‌లో తలదాచుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్ వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్నారు. రాత్రి 7 గంటలకు ట్రావెల్స్ బస్ బోయిన్‌పల్లి నుంచి బయల్దేరాల్సి ఉంది. ఈ నేపథ్యంలో అఫ్జల్‌గంజ్ నుంచి సాయంత్రం 6 గంటలకు ట్రావెల్స్ మినీబస్సులో ఎక్కారు. ఈ క్రమంలో బ్యాగును పైన పెట్టేందుకు బస్ డ్రైవర్ ప్రయత్నించాడు. బ్యాగు చాలా బరువుగా ఉండటంతో అనుమానం వచ్చి చూడగా అందులో నగదు గుర్తించాడు. ఇంతలో ఇద్దరు దొంగల్లో ఒకడు తన దగ్గర ఉన్న గన్ తీసుకుని కాల్పులు జరిపి పరార్ అయ్యారు. మరో వ్యక్తిని పట్టుకునేందుకు బీదర్‌తో పాటు రాష్ట్ర పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేస్తున్నారు.

ఆగి ఉన్న బస్సును ఢీకొట్టిన మినీ వ్యాన్.. 9 మంది మృతి

న్యూఢిల్లీ-నవభూమి: ఆగి ఉన్న బస్సును మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆ వాహనంలోని 9 మంది ఈ ప్రమాదంలో మరణించారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం పది గంటల సమయంలో పూణే-నాసిక్ హైవేపై నారాయణగావ్ వైపు వెళ్తున్న మినీ వ్యాన్‌ను టెంపో ఢీకొట్టింది. దీంతో మినీ వ్యాన్ అదుపుతప్పింది. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఖాళీ బస్సును అది బలంగా ఢీకొట్టింది. కాగా, ఈ ప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మినీ వ్యాన్‌లో ప్రయాణించిన 9 మంది ఈ ప్రమాదంలో మరణించినట్లు తెలిపారు. మృతులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

రెక్కలు తెగిన బాల్యం

'పాపం, పుణ్యం, ప్రపంచమార్గం, కష్టం, సౌఖ్యం, శ్లేషార్థాలూ ఏమీ ఎరూగని పూవుల్లారా అయిదా రేడుల పాపల్లారా! మెరుపు మెరిస్తే, వాన కురిస్తే, ఆకసమున హరివిల్లు విరిస్తే అవి మీకే అని ఆనందించే కూనల్లారా! మీదే, మీదే సమస్త విశ్వం! మీరే లోకపు భాగ్యవిధాతలు! ఉదుతల్లారా! బుదుతల్లారా! ఇది నా గీతం వింటారా?'' అంటూ కల్మషమెరుగని బాల్యానికి అక్షరాల ఆకారం ఇచ్చాడు మహాకవి శ్రీశ్రీ. ప్రతీ మనిషి జీవితంలో రంగుల కలబోత బాల్యమే. మలినం లేని చలనం వారి సొంతం. బుడి బుడి అడుగులు, బోసి నవ్వులు ఎంతటి పాషాణ హృదయులనైనా ఇట్టే కరిగిస్తాయి. ఈ మధ్య వచ్చిన రెండు పాన్ ఇండియా సినిమాలను (యానిమల్, సలార్) కూడా బాల్యం నేపథ్యంలోనే చిత్రీకరించారు. తండ్రిని అమితంగా ఇష్టపడే కుర్రాడిని.. వ్యాపార పనుల్లో పడి ఆ తండ్రి అశ్రద్ధ చేస్తాడు. కాలక్రమంలో తండ్రి పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మిస్తాడు, బాలుడూ (హీరో) పెద్దవాడవుతాడు. తండ్రి ఎదుగుదలను తట్టుకోలేని వారి బంధువులు అతడిని చంపాలని చూస్తారు. ఈ విషయాలన్నీ హీరోకి తెలుస్తాయి. తండ్రిని కాపాడేందుకు శత్రువులను ఒక్కొక్కరినీ చంపుతూ చివరికి హీరో ఉన్మాదిలా మారతాడు. కుమారుడు తన కోసమే జంతువు (యానిమల్)లా మారాడని ఆ తండ్రి గ్రహిస్తాడు. ఇక మరో సినిమా సలార్ కూడా ఈ కోవకు చెందినదే. ప్రపంచవ్యాప్తంగా చిన్నపిల్లలపై ప్రస్తుతం జరుగుతున్న కొన్ని దారుణాలు చూద్దాం. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేసింది. ఫలితంగా ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలైంది. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ ఆ దేశానికి అండగా ఉంటున్నట్టు అగ్రరాజ్యం అమెరికా కపట నాటకం ప్రదర్శిస్తూ వస్తున్నది. ఒకవైపు శాంతిమంత్రం జపిస్తూనే మరోవైపు యుద్ధాన్ని ప్రోత్సహించడంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వేలాదిమంది మరణించిన విషయం మనకు తెలిసిందే. ఇక ఉక్రెయిన్‌లోని ప్రధాన నగరాలు ధ్వంసమైపోయాయి. లక్షల మంది చిన్నారులు పొరుగు దేశాల్లో వలసపక్షుల్లా జీవించాల్సిన దుస్థితి. ఈ క్రమంలో యుద్ధం చేస్తున్న రెండు దేశాలు, యుద్ధాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తున్న అమెరికా, యూరోపియన్ దేశాలు చిన్నారుల భవిష్యత్తు గురించి ఆలోచించకపోవటం బాధాకరం. మరోపక్క ఇజ్రాయెల్-గాజా మధ్య జరుగుతున్న యుద్ధం చిలికి చిలికి గాలివానలా మారింది. అక్కడ జరుగుతున్న నరమేధం అంతాఇంతా కాదు. పది నెలల్లోనే 40 వేలమందికి పైగా మరణించారు. వారిలో మూడొంతులకు పైగా చిన్నారులే ఉండటం గమనార్హం. యుద్ధాల వల్ల ఎక్కువగా నష్టపోయేది ఎవరనేది దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ఆహారం దొరక్క గాజాలోని పిల్లలు గడ్డి, మన్ను తింటుండటం మానవజాతికే సిగ్గుచేటు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు ఆపకపోవడం, ఐరాస కూడా చేష్టలుడిగి చేతులెత్తేయడంతో గాజా మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. కక్షతో సాధించలేనిదాన్ని క్షమాభిక్షతో సాధించాలని, కత్తితో ఛేదించలేనిదాన్ని కరుణతో ఛేదించాలని పెద్దలు అంటారు. రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయెల్, పాలస్తీనా, నైజీరియా, జర్మనీ, లిబియా.. ఇలా ఏ దేశమైనా సరే పిల్లలే ఉంటారు. పిల్లలు లేని ప్రపంచాన్ని ఊహించగలమా? పిల్లల రంగురంగుల ప్రపంచాన్ని, స్వేచ్ఛగా ఎగరాల్సిన వారి బాల్యాన్ని మనమే చిదిమేస్తున్నాం. రెక్కలు తెంచేస్తే వారు ఎలా ఎగరగలుగుతారు? యుద్ధాలు, హింసాత్మక ఘటనల ద్వారా బాల్యాన్ని అణచివేస్తే, చిదిమివేస్తే వారి బాల్యం తాలూకు జ్ఞాపకాలు వారిని ఎటువైపు నడిపిస్తాయి? పెరిగి పెద్దయ్యాక వారు ప్రతీకారం కోరుకోరా? ఒకవేళ అదే కనుక జరిగితే ప్రపంచంలో శాంతి, సామరస్యాలు ఎలా వెల్లివిరుస్తాయి? భవిష్యత్తులో శాంతియుత సమాజాన్ని ఎలా ఆశించగలం? నేటి పిల్లలే రేపటి పౌరులు. మనం ప్రస్తుతం తప్పులు చేసి, వారికి బాల్యంలో శాంతియుత సమాజాన్ని అందించకుండా.. భవిష్యత్తులో వారి నుంచి శాంతియుత సమాజాన్ని ఆశించగలమా? ఓ హిట్లర్ సృష్టించిన నరమేధం చరిత్ర గతినే మార్చేసింది. మరో హిట్లర్‌లా ప్రవర్తిస్తున్న ప్రస్తుత పాలకుల ఏలుబడిలో యుద్ధ వాతావరణంలో పెరుగుతున్న పిల్లలు భవిష్యత్తులో మరో హిట్లర్‌లా మారితే ఈ ప్రపంచం మనుగడ సాగిస్తుందా? నిత్యం బాంబు పేలుళ్ల మధ్య గడిపిన బాల్యం హింస వైపు మళ్లదని ఎవరైనా హామీ ఇవ్వగలరా? ఎవరు ఎటుపోతేనేం మనం సురక్షితంగా ఉన్నామని అనుకోవడం సరికాదు. యుద్ధాల్లో చనిపోయిన, గాయపడిన పిల్లల్ని తల్చుకుంటూ వారి తల్లిదండ్రులు పడే ఆవేదనను అర్థం చేసుకోకపోతే సాటి మనుషులుగా మనం ఎందుకున్నట్టు? ఒంటికి తగిలిన గాయం మానుతుంది కానీ, మనసుకు తగిలిన గాయం అంత త్వరగా మానదు. నేడు మనసు విరిగిన బాలల వల్ల భవిష్యత్తులో మరిన్ని యుద్ధాలు జరిగితే అందుకు బాధ్యత వహించాల్సింది మనమే. మనం వారికి ఎలాంటి భవిష్యత్తును ఇస్తున్నామనేది ఇప్పటికైనా ఆలోచించాలి. 'చిన్నారులు సామూహికంగా కలుసుకుంటారు అనంత విశ్వసాగర తీరంలో పైన గగనం దిగువ అలల అలజడిలో కడలి పిల్లలెప్పుడూ ఆడుతూ, పాడుతూ నవ్వుతూ, నర్తిస్తూ పోగవుతారు తీరంలోని ఇసుకతో గూళ్లుకట్టి ఆటలాడుతారు గవ్వలతో సాగరంలో ఎండుటాకులనే పడవలుగా వదిలి నవ్వుతుంటారు చిన్నారులు ఆడుకుంటారు అనంత విశ్వసాగర తీరంలో' అంటూ రంగుల బాల్యాన్ని వర్ణించాడు విశ్వకవి రవీంద్రుడు. పిల్లల ముఖంలో ఎప్పుడూ ఆనందాన్నే కోరుకుందాం. ఎలాంటి అలజడి లేని సమాజాన్ని వారికి కానుకగా ఇవ్వడానికి మనవంతుగా ప్రయత్నం చేద్దాం. ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ జ్ఞానం స్వేచ్ఛాయుతంగా ఉంటుందో అలాంటి సమాజాన్ని నిర్మించి పిల్లలకు అందిద్దాం.

నీడ్ ఆఫ్ గుడ్ సమరిటన్స్

ప్రార్థించే పెదవుల కంటే సహాయం చేయు చేతులే మిన్న

- సెయింట్ మదర్ థెరిస్సా.

అనాధులకు ఆపన్న హస్తం అందించేవారు, వితంతువుల కన్నీరు తుడిచే ప్రయత్నం చేసేవారు, ఆకలితో, ఆపదల్లో,అవసరాలతో ఉన్నవారికి సహాయం చేసే చేతులు దేవదూతల చేతులే! ఇలాంటి పనులు ఉత్తమోత్తములే చేస్తుంటారు. వారికి నా పాదాభివందనములు! ఇలాంటి వారినే చూస్తూ ప్రకృతి పులకరించిపోతుంది. ప్రస్తుత కాలంలో గుణవంతులు, ఉత్తములు చాలా అరుదు?

కులములో నొకండు గుణవంతుడుండిన
కులము వెలయు వాని గుణము చేత
వెలయు వనములోన మలయజం బున్నట్లు
విశ్వదాభిరామ! వినురవేమ!!

దీని అర్థం, అడవిలో ఒక్క మంచి గంధపు చెట్టు నున్నను ఆ అడవి అంతటిని తన సుగంధము వ్యాపింపజేయును. అట్టే వంశంలో ఒక్కడు ఉత్తముడు ఉన్నను, వాని గుణముల చేత ఆ వంశమంతయు మంచి పేరు పొందునని యోగివేమన గారు ఏనాడో స్పష్టం చేశారు. అవును ఇంతకన్నా ధన్యత మరి ఏముంటుంది.

ఉత్తములకు వారి మంచితనమే వారి బలం, ధనం, ధైర్యం కూడాను. ఉత్తములు దేనికి వెలువరు,భయపడరు, తలోగ్గరు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా వారి ఆదర్శాలను విడవరు. నిజాయితీ, నిబద్ధత,విలువలతోనే జీవిస్తుంటారు. భగవంతుని ఆశీస్సులు అన్ని వేళల వారికి పుష్కలంగా ఉంటాయి. దేవదూతలు అలాంటి వారికి సదా సపోర్టివ్ గా ఉంటారు. ప్రకృతి సైతం వారికి అండదండలనిలుస్తుంది. మానవ విలువలు విద్య వల్లనే ఆపాదించబడుతుంటాయి. విలువలు గల విద్యతోనే సంస్కృతి అలవాటౌతుంది. ప్రపంచవ్యాప్తంగా మన సంస్కృతికి బ్రహ్మాండమైన గుర్తింపు ఉంది. పూర్వపు రోజుల్లో విద్యా వ్యవస్థ ఆశ్రమాల్లో, గురుకులాల్లో నిర్వహించబడేది. అలనాడు విద్యతోపాటు సంస్కృతి అందించబడేది. విద్యతో పాటు సంస్కృతి (సంస్కారం) సాధించిన వ్యక్తులు చరిత్రలో మహానుభావులుగా నిలిచిపోయారు. వారి గుణగణాలు అందుకు నిదర్శనం. సంస్కారవంతుల లక్షణాలను,గుణగణాలను క్లుప్తంగా పరిశీలిస్తే, మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవగా చెప్పబడినట్లు వారు తల్లి, తండ్రి, గురువు ఈ ముగ్గురిని ప్రత్యక్ష దైవాలుగా, పూజ్యనీయులుగా పరిగణిస్తూ సదా గౌరవభావంతో మెదులుతుంటారు. ప్రతి వ్యక్తికి తల్లే మొదటి గురువు. తదుపరి తండ్రి ఆపై ఆయా స్థాయిలో ఆచార్యుడే నేర్పిస్తారు.

అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రులను,పాఠాలు చెప్పిన గురువులను విధిగా గౌరవించాల్సిందే! అప్పుడే ఉత్తమ భవిష్యత్తు లభిస్తుంది. దానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే జీవితాలు తెగిన గాలిపటంలా దిక్కుదిశ లేకుండా ఉంటాయి. నేను గమనించిన మేర తమ తల్లిదండ్రులను గౌరవిస్తూ,గురువులను సంతోషపరుస్తూ, ఉత్తమ జీవితాలను నేడు అనుభవిస్తున్న వారిని చూశాను,చూస్తున్నాను. దీనికి వ్యతిరేకంగా తమ తల్లిదండ్రులను, గురువులను ఇబ్బంది పెడుతూ, అగౌరవపరుస్తూ, ఇబ్బందులకు గురిచేసిన కొందరు అడ్రస్ లేకుండా పోయిన వారినీ చూశాను. తాత్పర్యం ఏమిటంటే ఖచ్చితంగా, విధిగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను గౌరవించవలెను. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే! నాడు గురువుగారికి భక్తిశ్రద్ధలతో పాదాభివందనం చేసేవారు. నేడు గౌరవంగా పలకరించడం, నమస్తే చెప్పడం..? కరెక్ట్ గా కానరావడం లేదు. నాడు గురువుగారికి అత్యున్నత స్థానం ఇవ్వబడింది. అందుకే అనేకులు ప్రయోజకులయ్యారు. మరి నేడు..? ఆనాడే, గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః అన్నారు. ఇప్పటికీ ఈ శ్లోకాన్ని వింటూనే ఉన్నాం. కానీ, దాని వెనుక ఉన్న బ్యాక్ గ్రౌండ్ ను ఒక్కసారి మననం చేసుకుంటే, పూర్వం కౌత్సుడనే పేద పిల్లోడిని విద్యాధరుడు అనే గురువు గుర్తించి తన ఆశ్రమానికి తెచ్చి తనకు తెలిసిన అన్ని విద్యలను నేర్పిస్తాడు. ఒకసారి గురువుగారు పనిమీద వేరే ప్రాంతానికి వెళ్తూ ఆశ్రమాన్ని అప్పగిస్తాడు. ఆశ్రమాన్ని కంటికి రెప్పలా కాపాడటం మాత్రమే కాకుండా, అనేక విషయాలను తెలుసుకుంటాడు. గురువు గారు తిరిగి వచ్చిన అనంతరం కౌత్సుడి విద్యాభ్యాసం పూర్తి కావడంతో అతని తల్లిదండ్రులు తీసుకెళ్లడానికి వస్తే, నేను రానంటూ గురువుగారి వద్దే ఉంటానంటాడు. అతని తల్లితండ్రులు వెళ్లిన తరువాత విద్యాధరుడు నీవు ఇలా ఎందుకు ప్రవర్తించావని కౌత్సుడిని ప్రశ్నిస్తాడు. దానికి కౌత్సుడు గురువుగారు మీరు వేరే ప్రాంతానికి వెళ్ళినప్పుడు నేను మీ జాతకాన్ని క్షుణ్ణంగా పరిశీలించాను. రానున్న కాలంలో తమరు భయంకర వ్యాధికి గురవుతారు. అందుకే మిమ్మల్ని విడిచి వెళ్లలేదంటాడు. అదే నిజమౌతూ కొంతకాలానికి గురువుగారు క్షయకు గురవుతాడు. అప్పట్లో అది నయం కానీ వ్యాధి. దీంతో గురు శిష్యులు ఇద్దరు పుణ్యకార్యాలు చేసేందుకు కాశికి వెళ్తారు. అక్కడ గురువుగారి వ్యాధి చూసి ప్రజలు అసహ్యించుకుంటారు. గురువును వదిలి వెళ్ళమంటూ పలువురు కౌతసుడి కి ఉచిత సలహాలు ఇస్తున్నా ఇవేమీ పట్టించుకోకుండా గురువుగారికి సపర్యలు చేస్తూనే ఉంటాడు. చివరికి కౌత్సుడి గురు భక్తికి మెచ్చిన త్రిమూర్తులు అతడిని పరీక్షించాలనుకుని ఒక్కొక్కరుగా ప్రత్యక్షమై సమదాయిస్తూ వెనక్కి వెళ్ళిపో అంటారు. చివరకు శివుడు నీకేమైనా సహాయం కావాలా అని అడిగితే మరెవరో నా గురువును వదిలివేయమని చెప్పకుండా ఉండేలా కాపలా ఉండమంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన త్రిమూర్తులు ప్రత్యక్షమై మోక్షం ప్రసాదిస్తున్నాం అంటారు. అప్పుడు సైతం కౌత్సుడు వారితో అసలు నాకు మీ గూర్చి వివరించి, మీ రాకకు కారణమైన గురువే నాకు సర్వస్వం అంటాడు.

దీంతో ఆనంద పరవశులయిన త్రిమూర్తులు గురువుగారికి మోక్షం ప్రసాదిస్తారు. అనంతరం కౌత్సుడు సంతోషంగా తల్లిదండ్రుల వద్దకు వెళ్ళిపోతాడు. ఇది గురు శిష్యుల మధ్య ఉండాల్సిన పవిత్రమైన బంధం.

మరి నేడో..?

అవును విద్య ద్వారానే వ్యక్తి సంస్కారవంతుడు అవుతాడు. ప్రతివారు సంస్కారవంతులైతే ఖచ్చితంగా సమాజం సంస్కరించబడుతుంది. ఇది కేవలం విలువల విద్య ద్వారానే సాధ్యమవుతుంది. కేవలం హక్కులే కాదు బాధ్యతల్ని తెలుసుకుని విజ్ఞతతో ఎవరు చేసే పనిని వారు ఏకాగ్రతతో, త్రికరణ శుద్ధిగా చేస్తే ఫలితాలు ఘనంగా ముంగిట నిలుస్తాయి. మితిమీరిన కోరికలు, ఆశలు, కోపాలు, ఈర్ష్య, ద్వేషాలు, ఇవన్నీ దుష్ప్రవర్తనకు ప్రధాన కారణాలు. వీటిని హరించేలా మనోనిగ్రహం పాటించాలి. అందరూ సంతోషంగా,సుఖంగా ఉండాలి. అందులో నేను ఉండాలన్న భావనతో ప్రతి ఒక్కరూ ప్రేమ, దయ, తదానుభూతిలను కలిగి ఉండాలి. సంశయం, నిరుత్సాహం, చాంచల్యం, దోష దూషణలు ఉండకుండా నిస్వార్థంగా, ఆత్మ సంస్కారంతో, ఆత్మబలంతో మానవసేవే మాధవసేవగా గుర్తిస్తూ సేవా తత్పరతతో జీవించాలి. సేవా తత్పరత అనేది దేవదూతల గుణంగా ఉంటుంది.

డాక్టర్ యం ప్రభుదయాల్ ,
మాజీ సెనెట్ మెంబర్ - కాకతీయ యూనివర్సిటీ, జీవిత సభ్యులు - ఐఏటిఈ,
మండల విద్యాశాఖ అధికారి - కొత్తగూడెం

అంతరిక్షంలో భారత్ మరో విజయం:

2024 డిసెంబర్ 30న ప్రారంభించిన స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) మిషన్ను 2025 జనవరి 16న భారత్ విజయవంతంగా పూర్తి చేసి చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. దీంతో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను కలిపే డాకింగ్ ప్రక్రియను చేపట్టగల అమెరికా, రష్యా, చైనాల తర్వాత దేశాల సరసన చేరింది. ఈ విజయంతో ప్రపంచంలో ఈ సాంకేతిక విజయాన్ని సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. అంతరిక్ష చరిత్రలో భారత్ తన పేరును లిఖించుకుంది. " డాకింగ్ లో ఇస్రో చేపట్టిన స్పాడెక్స్ మిషన్ విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ క్షణాన్ని చూడటం మాకు గర్వంగా ఉంది " అని ఇస్రో పేర్కొంది. ఈ సాంకేతిక పురోగతి అంతరిక్ష రంగంలో భారతదేశ పురోగతిని నొక్కి చెప్పడమే కాకుండా మరింత సంక్లిష్టమైన మిషన్లకు కొత్త అవకాశాలను తెరుస్తుంది. ప్రపంచ అంతరిక్ష సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. స్పాడెక్స్ స్వదేశీ ఆవిష్కరణలలో భారతదేశం పురోగతికి నిదర్శనం. ఇది ప్రపంచ అంతరిక్ష పటంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసింది.

డాకింగ్ అంటే :అంతరిక్షంలో "డాకింగ్" అనే పదం రెండు అంతరిక్ష వస్తువులు (అంతరిక్ష నౌక లేదా ఉపగ్రహాలు వంటివి) కలిసి ఒక నిర్దిష్ట ప్రయోజనం కోసం చేరే ప్రక్రియను సూచిస్తుంది. సరళంగా చెప్పాలంటే రెండు అంతరిక్ష వాహనాలు స్వయంచాలకంగా కనెక్ట్ అయినప్పుడు స్పేస్ డాకింగ్ జరుగుతుంది. ఇది భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు కీలకం. ఈ మిషన్ భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. భవిష్యత్తులో మరింత సంక్లిష్టమైన, ప్రతిష్టాత్మక అంతరిక్ష ప్రయత్నాలకు ఇస్రోను నిలబెట్టింది. స్పేస్ డాకింగ్ టెక్నాలజీలో స్పాడెక్స్ భారత్ ను గ్లోబల్ లీడర్ గా నిలబెడుతుంది.

మిషన్ ప్రాముఖ్యత:అంతరిక్షంలో పెద్ద నిర్మాణాలను అసెంబ్లింగ్ చేయాల్సిన భవిష్యత్ స్పేస్ మిషన్‌లకు ఇది చాలా అవసరం. ఇందులో స్పేస్ స్టేషన్‌లను నిర్మించడం లేదా భారీ పేలోడ్ మిషన్‌లను నిర్వహించడం వంటివి ఉంటాయి. చంద్రుని అన్వేషణ, అంతరిక్ష కేంద్రాల నిర్వహణ వంటి రాబోయే అంతరిక్ష యాత్రలకు స్పేస్ డాకింగ్ ఒక కీలకమైన అవసరం. ఈ మిషన్ ను విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఇస్రో అటానమస్ డాకింగ్ కు పునాది వేస్తోంది. చంద్రయాన్ 4 వంటి భవిష్యత్ మిషన్ లకు ఇది కీలకమైన సామర్థ్యం. గగన్ యాన్ మిషన్, చంద్రుడిపైకి భారతీయ వ్యోమగామిని పంపడం, భారత్ అంతరిక్ష

స్పేస్ స్టేషన్ ఏర్పాటు వంటి భారతదేశ ప్రతిష్టాత్మక అంతరిక్ష లక్ష్యాలకు మద్దతు ఇవ్వడంలో స్పాడెక్స్ మిషన్ కీలక పాత్ర పోషిస్తుంది. చంద్ర యాత్రలను చేపట్టడం, అక్కడి నుండి నమూనాలను తిరిగి తీసుకురావడం, ఇండియన్ స్పేస్ స్టేషన్ (బిఎఎస్) ను అభివృద్ధి చేయడం వంటి భారతదేశం యొక్క భవిష్యత్తు ప్రతిష్టాత్మక అంతరిక్ష ప్రణాళికలకు ఈ మిషన్ కీలకం.

మిషన్ యొక్క ప్రధాన లక్ష్యాలు:రెండు చిన్న వ్యోమనౌకలను ఉపయోగించి వాటిని సమీకరించడం, డాకింగ్ టెక్నాలజీని అభివృద్ధి చేయడం, ప్రదర్శించడం. డాక్ చేయబడ్డ స్థితిలో కంట్రోల్ ని డిస్ ప్లే చేయడం. టార్గెట్ చేయబడ్డ స్పేస్ క్రాఫ్ట్ యొక్క జీవితకాలాన్ని పొడిగించే సామర్థ్యాన్ని ప్రదర్శించడం. డాక్ చేసిన వ్యోమనౌకల మధ్య విద్యుత్ శక్తి బదిలీని పరీక్షించడం లాంటి లక్ష్యాలను కలిగి ఉంది. పీఎస్ఎల్వీ ద్వారా నాంది:స్పాడెక్స్ అనేది పిఎస్ఎల్వి ప్రయోగం ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమనౌకల అంతరిక్షంలో డాకింగ్ను ప్రదర్శించడానికి రూపొందించిన తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ప్రదర్శన మిషన్. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్వీ)-సీ60 (స్పేస్ డాకింగ్ ఎక్స్పెరిమెంట్) స్పాడెక్స్ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి 2024 డిసెంబర్ 30న ఇస్రో ప్రయోగించింది. వ్యోమనౌకను విజయవంతంగా ప్రయోగించడంతో మిషన్ ప్రారంభమైంది. ఉపగ్రహ సేవలు, అంతరిక్ష కేంద్రం కార్యకలాపాలు, గ్రహాంతర అన్వేషణ వంటి కీలకమైన సామర్థ్యం ఉన్న వ్యోమనౌకలు లేదా ఉపగ్రహాలను డాకింగ్, అన్డాకింగ్ చేయడంలో భారతదేశం యొక్క సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడం ఈ అపూర్వ మిషన్ యొక్క లక్ష్యం. డాకింగ్ ప్రక్రియను అత్యంత కచ్చితత్వంతో నిర్వహించారు. ఈ వ్యోమనౌక 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు నిరంతరాయంగా కలిసి కచ్చితత్వంతో డాకింగ్ ప్రారంభించి స్పేస్ క్రాఫ్ట్ ను విజయవంతంగా ప్రవేశపెట్టింది. దీని తరువాత ఉపసంహరణ సజావుగా పూర్తయింది. తరువాత స్థిరత్వం కోసం దృఢత్వం జరిగింది. డాకింగ్ అనంతరం రెండు ఉపగ్రహాలను ఒకే వస్తువుగా సమీకృత నియంత్రణను విజయవంతంగా సాధించి భారత సాంకేతిక నైపుణ్యాన్ని చాటింది. రానున్న రోజుల్లో ఈ వ్యవస్థను మరింత పరీక్షించడానికి శాటిలైట్ సెపరేషన్ క్యాంపెయిన్, పవర్ ట్రాన్స్ఫర్ పరీక్షలను నిర్వహించనున్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలలో ఒకటి 15 మీటర్ల వద్ద స్థానాన్ని కలిగి ఉంది.

స్పాడెక్స్ వ్యోమనౌక:స్పాడెక్స్ మిషన్లో రెండు చిన్న ఉపగ్రహాలు ఉన్నాయి. అవి ఒకటి సిడిఎక్స్ 01.ఇది ఛేజర్. రెండు ఎస్డిఎక్స్02 ఇది లక్ష్యం. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉంటాయి. ఏదైనా వ్యోమనౌక డాకింగ్ సమయంలో ఛేజర్లుగా (క్రియాశీల వ్యోమనౌక) పనిచేయగలదు. సోలార్ ప్యానెల్స్, లిథియం అయాన్ బ్యాటరీలు, పటిష్ఠమైన పవర్ మేనేజ్ మెంట్ సిస్టం ఉన్నాయి. యాటిట్యూడ్ అండ్ ఆర్బిట్ కంట్రోల్ సిస్టమ్ (ఏఓసీఎస్) లో స్టార్ సెన్సర్లు, సన్ సెన్సార్లు, మాగ్నెటోమీటర్లు, రియాక్షన్ వీల్స్, మాగ్నెటిక్ టార్కర్లు, థ్రస్టర్లు వంటి యాక్చువేటర్లు ఉంటాయి.

ఉపగ్రహ కక్ష్యలో డాకింగ్ ప్రక్రియను ప్రదర్శించడానికి అనేక సంక్లిష్ట ప్రక్రియలు ఉన్నాయి. డాకింగ్ తర్వాత రెండు ఉపగ్రహాలు ఒకే స్పేస్ క్రాఫ్ట్ గా పనిచేస్తాయి. డాకింగ్ విజయాన్ని ధృవీకరించడానికి విద్యుత్ శక్తి ఒక ఉపగ్రహం నుండి మరొక ఉపగ్రహానికి బదిలీ చేయబడుతుంది. విజయవంతంగా డాకింగ్, అన్ డాకింగ్ తర్వాత స్పేస్ క్రాఫ్ట్ ను వేరు చేసి అప్లికేషన్ మిషన్ లకు ఉపయోగిస్తారు. అన్ డాకింగ్ సమయంలో వ్యోమనౌకను వేరు చేయడం ద్వారా వారి ప్రైవేట్ పేలోడ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయి. ఈ పేలోడ్లు అధిక రిజల్యూషన్ చిత్రాలు, సహజ వనరుల పర్యవేక్షణ, వృక్ష అధ్యయనాలు కక్ష్య రేడియేషన్ పర్యావరణ కొలతలను అందిస్తాయి.

స్వదేశీ సాంకేతికత:డాకింగ్ మెకానిజం, నాలుగు కెమెరాలు, డాకింగ్ సెన్సార్లతో కూడిన సెట్, .పవర్ ట్రాన్స్ ఫర్ టెక్నాలజీ, స్వదేశీ స్వయంప్రతిపత్తితో డాకింగ్ సాంకేతికత, స్పేస్ క్రాఫ్ట్ ల మధ్య స్వయంప్రతిపత్త కమ్యూనికేషన్ కోసం ఇంటర్ శాటిలైట్ కమ్యూనికేషన్ లింక్ (ఐఎస్ఎల్), ఇతర వ్యోమనౌకల స్థితిని తెలుసుకోవడానికి ఇన్ బిల్ట్ ఇంటెలిజెన్స్ తో జతచేయబడింది. ఇతర వ్యోమనౌకల సాపేక్ష స్థానం, వేగాన్ని నిర్ణయించడానికి జిఎన్ఎస్ఎస్ ఆధారిత రిలేటివ్ ఆర్బిట్ డెసిషన్ అండ్ ప్రొపరేషన్ (ఆర్ఓడిపి) ప్రాసెసర్ ఉంది. హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ డిజైన్ వాలిడేషన్ టెస్టింగ్ రెండింటికీ సిమ్యులేషన్ టెస్ట్ బెడ్స్ ఉన్నాయి.

జనక మోహన రావు దుంగ
యం.యస్సీ (ఫిజిక్స్)
ఫోన్: 8247045230

భక్తి

శ్రీ శంకర వేదం!



"వేదాలు అపౌరుషేయాలా? కర్మాచరణ, తత్త్వచింతనలలో ఏది ఉత్తమం? కంటికి కనిపిస్తున్న ఈ ప్రపంచం నిజమా? కల్పనా?" ఇవీ ప్రశ్నలు, సందేహాలు, విచారణాంశాలు. ఈ విషయాలనే నిరంతరం చర్చించే వేదిక, మండనమిశ్రుడి ఇల్లు. జగత్తుకి సమాధానం అందించటం జ్ఞాని బాధ్యత. ఆ బాధ్యతను తలకెత్తుకున్నది, పరమేశ్వర స్వరూపుడైన శంకరుడు. మండనమిశ్రుడి వాదనలు, శంకరుల స్పష్టమైన భావ శరపరంపరలో ఛిన్నమైన వైనం, ప్రపంచం సాధించుకున్న అద్వైతస్థితి. శ్రీ శంకర భగవత్పాదుల ఆలోచనలు సార్వకాలికాలు. సర్వథా శిరోధార్యాలు. వేదాలే సర్వకాలాల్లో ప్రామాణికాలు. వాటిని అనుసరించి బ్రహ్మమే సత్యం. జగత్తు మి?థ్య. అంటే ప్రపంచం లేదని కాదు. ఎండమావిలో నీటివలె, కలలో కలిగే అనుభవం వలె, నిరంతరమూ మార్పుచెందేది అని అర్థం. కానీ జీవుడి అంతరంగము, బ్రహ్మం భిన్నం కావు. వేదాలలో కర్మకాండ కంటే ఆత్మ విచారణకే పెద్దపీట. తొలిదశలో సాధకుడికి కర్మాచరణం, ఆధ్యాత్మ సాధనకు తోడ్పడవచ్చు. కర్మలు ఆత్మవిద్యకు ఆలంబన కాదు. అంతరంగము బ్రహ్మమేనని తెలుసుకోవటానికి, "అదే నీవు", "ఆ బ్రహ్మము నీవే", "వేదం నుండే అన్నీ పుడుతున్నాయ్" అనే మాటలు, ప్రమాణాలు కదా! అసలు ఉన్నదే ఆత్మ! సృష్టికి పూర్వమే సత్యం ఉన్నది. అంటే ఆత్మన్నా, సత్యమన

40 దాటినా 20 ఏళ్ల బ్యూటీలా కనిపించాలనుకుంటున్నారా..

బొప్పాయి ఫేస్ ప్యాక్:బొప్పాయి ఫేస్ ప్యాక్ మీ చర్మానికి చాలా మంచిది. బొప్పాయి ఫేస్ ప్యాక్ ముఖానికి అప్లై చేయడం వల్ల 40 ఏళ్లు పైబడిన వారికి మేలు జరుగుతుంది. బొప్పాయిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అనేక రకాల సమస్యల నుండి కాపాడతాయి. బొప్పాయి చర్మాన్ని ఎక్స్ఫోలియేట్ చేయడంలో కూడా సహాయపడుతుంది. దీనితో పాటు, ముఖంపై ఉన్న నల్ల మచ్చలను సులభంగా తొలగిస్తుంది. అంతే కాకుండా చర్మంపై ముడతలు కూడా తగ్గుతాయి.పసుపు, పెరుగు పేస్ట్:పసుపు, పెరుగు కలిపిన పేస్ట్ని చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఇవి ముఖంపై ముడతలు, ఫైన్ లైన్స్ ను తొలగిస్తాయి. అందాన్ని కూడా పెంచుతుంది. చర్మం మృదువుగా మారుతుంది. మీరు ఈ పేస్ట్‌ను వారానికి 1-2 సార్లు ఉపయోగించవచ్చు. అలాగే పసుపు, పెరుగు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో సహాయపడతాయి.

అలోవెరా జెల్:అలోవెరా జెల్ చర్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. వృద్ధాప్యంలో కలబందను ఉపయోగించడం మంచిది. అలోవెరా చర్మానికి తేమను అందించడంతో పాటు చర్మం పొడిబారడాన్ని కూడా తొలగిస్తుంది. కలబంద చర్మాన్ని కూడా హైడ్రేట్ చేస్తుంది. అలోవెరా జెల్‌ని రోజూ ముఖానికి రాసుకుంటే ముఖంపై వచ్చే వృద్ధాప్య లక్షణాలు తొలగిపోతాయి. ఇది చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మెరిసేలా చేస్తుంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్
శనివారం
18 జనవరి 2025

ఆ క్రమశిక్షణే నడిపిస్తోంది

"కొద్దిసేపటి క్రితమే- గంటా ఐదు నిమిషాల్లో 80 ల్యాప్స్ (రెండు కిలోమీటర్లు) ఈదాను. వచ్చే నెల రోజుల్లో మరింత మెరుగుపడాలి" అంటారు విద్యా గజపతి రాజు సింగ్. విజయనగరం రాజకుటుంబానికి చెందిన ఈ 71 ఏళ్ల రాజకుమారి సామాన్యమైన వ్యక్తి కాదు...

ఆ క్రమశిక్షణే నడిపిస్తోంది

"కొద్దిసేపటి క్రితమే- గంటా ఐదు నిమిషాల్లో 80 ల్యాప్స్ (రెండు కిలోమీటర్లు) ఈదాను. వచ్చే నెల రోజుల్లో మరింత మెరుగుపడాలి" అంటారు విద్యా గజపతి రాజు సింగ్. విజయనగరం రాజకుటుంబానికి చెందిన ఈ 71 ఏళ్ల రాజకుమారి సామాన్యమైన వ్యక్తి కాదు... గత కొన్నేళ్లుగా జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో అనేక గోల్డ్ మెడల్స్ గెలుచుకున్న ఛాంపియన్. ఆమెను పలకరించినప్పుడు అనేక విశేషాలను వివరించారు.

మీ బాల్యం ఎలా గడిచింది?

మా పెదనాన్నగారు విజయనగర సంస్థానానికి చెందిన ప్రముఖుడు పి.వి.జి.రాజు. మా నాన్నగారు ఆయన సోదరుడు విశ్వేశ్వర గజపతి రాజు. పెదనాన్నగారు విజయనగరం, హైదరాబాద్‌లలో ఉంటే- మేము మద్రాసు (చెన్నై)లో ఉండేవాళ్లం. నేను పుట్టింది, పెరిగింది అక్కడే. నేను, మా చెల్లి మద్రాసులో చర్చ్ పార్క్ స్కూల్లో చదువుకున్నాం. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. మద్రాసు ప్రెసిడెన్సీకి మద్రాసు రాజధాని. బ్రిటిష్ వారు అక్కడి నుంచే పాలించేవారు. ప్రెసిడెన్సీకి అది ప్రధాన కేంద్రం కావడంతో.... తెలుగు ప్రాంతాలకు చెందిన జమీందారీ కుటుంబాలకు అక్కడ ఎస్టేట్లు ఉండేవి. పిఠాపురం, విజయనగరం, కపిలేశ్వరపురం, బొబ్బిలి, చుక్కపరం, సురవరం- ఇలా అందరూ రాజకుటుంబీకులు మద్రాసులో ఉండేవారు. అందరం తరచూ కలుసుకుంటూ ఉండేవాళ్లం.

మీరు మంచి స్విమ్మర్. సైక్లింగ్ చేస్తారు.. ఇవన్నీ ఎప్పటి నుంచి అలవాటు అయ్యాయి?

మమ్మల్ని మా నాన్నగారు చాలా క్రమశిక్షణతో పెంచారు. నేను పుట్టిన తర్వాత ఒక రోజు హఠాత్తుగా ఆయన వేట, మద్యపానం, ?ధూమపానం, మాంసాహారం, పేకాట- ఇవన్నీ మానేశారు. శుద్ధ శాకాహారిగా మారిపోయారు. స్కూలుకు వెళ్లి బాగా చదువుకోవటం, ఆ తర్వాత వ్యాయామం.... ఇదే మా రొటీన్. టెన్నిస్, హార్స్ రైడింగ్- ఇలా అనేక అంశాల్లో శిక్షణ ఇప్పించారు. నేను కాలేజీలో చదువుకొనే రోజుల్లో మూడేళ్ల పాటు నేనే టెన్నిస్ టీమ్ కెప్టెన్‌ని. దేశంలోని అనేక ప్రాంతాల్లో జరిగే ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో పాల్గొనేవాళ్లం. బహుశా ఆ క్రమశిక్షణే ఇప్పటికీ కొనసాగుతోంది.

మీరు చిన్నప్పుడు విజయనగరం వెళ్లేవారా? ఆ జ్ఞాపకాలేమిటి?

సెలవుల్లో విజయనగరం వెళ్తూ ఉండేవాళ్లం. మా చిన్నప్పుడు పెదనాన్న ఫూల్‌బాగ్ ప్యాలెస్‌లో ఉండేవారు. మా కజిన్స్ ఆనంద్ గజపతిరాజు, అశోక్ గజపతిరాజు, సునీతలతో ఆడుకుంటూ ఉండేవాళ్లం. నాకు విజయనగరం కోట, ఆ పట్టణం అంటే చాలా ఇష్టం. సింహాచలం తరచూ వెళ్తూ ఉండేవాళ్లం. కొవిడ్ వచ్చిన తర్వాత విజయనగరం వెళ్లలేదు. కానీ అంతకుముందు ప్రతి ఏడాది వెళ్లేవాళ్లం. ఆనంద్ కూతురు పెళ్లికి, అశోక్ కూతుర్ల పెళ్లిళ్లకు విజయనగరం వెళ్లాను. అవన్నీ చాలా తీపి జ్ఞాపకాలు. ఇప్పటికీ గుర్తున్నాయి. విజయనగరంతో పాటుగా ఊటీ గురించి కూడా చెప్పాలి. ఊటీలో 'ఎన్‌కిల్ ఎస్టేట్' అని ఉంది. అది మాదే. ప్రస్తుతం ఊటీలో ఉన్న సెంటినరీ రోజ్ గార్డెన్- మా అమ్మమ్మ తన కోసం పెంచుకున్నదే! ఆవిడ నివసించిన దిల్‌కుష్ మహల్‌ను ఇప్పుడు స్కూలుగా మార్చారు. మా చిన్నప్పుడు- కజిన్స్ అందరం కలిసి ఊటీ వెళ్లేవాళ్లం. ఈ మధ్యకాలంలో ఊటీ బాగా కమర్షియల్‌గా మారిపోయింది. అందుకే వెళ్లటం మానేశాను.

రాజకీయాల్లోకి ప్రవేశించాలని మీకు ఎప్పుడూ అనిపించలేదా?

లేదు. ఎందుకంటే నాకు విజయనగరంలో బేస్ లేదు. పెదనాన్నగారు ఫుల్‌టైమ్ పొలిటీషియన్. ఆనంద్, అశోక్‌లు- ఆయన వారసత్వం నిలబెట్టారు. ప్రస్తుతం అశోక్ కుమార్తె కూడా గెలిచింది. ఉత్తరాఖండ్‌లోని తెరీ గర్వాల్ ఎంపీ మాలా రాజ్యలక్ష్మీ షా మాకు దగ్గర బంధువు. ఆమె ఒకప్పుడు నేపాల్ యువరాణి. 2014లో ఆమె బీజేపీ తరుపున రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆమెను 'గుంగీ గుడియా' అని ఎగతాళి చేసింది. కానీ ఆమె ఎన్నికల్లో గెలిచింది. 2019, 2024 ఎన్నికల్లో రెండు లక్షలపైగా మెజారిటీతో విజయం సాధించింది. అక్కడ ప్రజలు ఆమెను గెలిపించారంటేనే- మంచి పనులు చేస్తున్నట్లు లెక్క కదా! మా కుటుంబంలోని వారందరూ ప్రజలకు మేలు చేయటానికే రాజకీయాల్లోకి వచ్చారు.

మీ రాజ కుటుంబాలలో మహిళలపై ఆంక్షలు ఉండేవి?

మేమందరం 1950ల తర్వాత పుట్టిన వాళ్లం. మా సమయంలో- మా కుటుంబాలలో అమ్మాయిల మీద ఆంక్షలు ఉండేవి కాదు. బొబ్బిలి, పిఠాపురం, విజయనగరం జమీందారీ కుటుంబాలలో అమ్మాయిలను చదివించేవారు. వెంకటగిరి సంస్థానంలోని మహిళలు మాత్రం చాలా కాలం పరదాలోనే ఉన్నారు.

ఈ కాలం మహిళలకు మీరు ఇచ్చే సలహా ఏమిటి?

వ్యాయామాన్ని ఒక అలవాటుగా చేసుకోండి. మనకు జీవితాంతం తోడుండేది వ్యాయామమే! అదే మనకు క్రమశిక్షణ నేర్పుతుంది, అవసరమైన శక్తిని ఇస్తుంది.

కుర్తా కుచ్చిళ్లు

చీరకట్టులో ఓ కొత్త స్టైల్ కుర్తా-కుచ్చిళ్లు. చీరను కుచ్చిళ్లుగా మడిచి ... బ్లౌజ్‌ను కుర్తాగా ధరించి... పల్లూను దుపట్టాలా సింగారిస్తే... చూపులకు చక్కగా స్టైల్‌కి సూపర్బ్‌గా...

సౌకర్యంలో సుందరంగా...

సందర్భమేదైనా, వేడుక ఏదైనా చీరను మించిన ఎవర్‌గ్రీన్ డ్రెస్ లేదన్నది నేటితరమూ ఒప్పుకుంటున్న మాట. అయితే, ఒకప్పటిలా కాకుండా చీరకట్టులో ఇప్పుడు ఎన్నో మార్పులు వచ్చాయి. పవిటను తీరొక్కతీరుగా అలంకరించడం నిన్నటి మాట. బ్లౌజ్ పార్ట్‌ని భిన్నమైన టాప్స్‌తో చీరకు జత చేయడం నేటి మాట అయ్యింది. అవి నవతరం మెచ్చేలా స్టైలిష్ లుక్‌తో పాటు సంప్రదాయతను చాటేలా ఉండటం ప్రధానంగా కనిపిస్తోంది. షార్ట్ లేదా లాంగ్ కుర్తా - చీర కాంబినేషన్ లేదా లాంగ్ జాకెట్-చీర, షర్ట్ స్టైల్ -చీర.. ఇలా ఈ స్టైల్స్ ఆధునిక కాలం అమ్మాయిలను బాగా ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేక సందర్భాలలో ఈ కుర్తా లేదా కుర్తీ చీరకట్టు మరింత ప్రత్యేకతను చాటుతోంది.

చీరకట్టులో కుర్తీ శారీ నేటి కాలానికి తగినట్టు స్టైలిష్‌గా ఉండటంతో ఆకట్టుకుంటోంది. పైగా సౌకర్యవంతంగా ఉంటుంది.కుర్తా శారీ ఎంపికలో రెండు భిన్న రంగులను ఎంచుకోవాలి. అలాగే ఫ్యాబ్రిక్‌లోనూ మార్పులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంచుతో కూడిన ప్లెయిన్ శారీ అయితే తెల్లటి కుర్తా టాప్‌గా ధరిస్తే చాలు మంచి కాంబినేషన్ అవుతుంది.ప్రింటెడ్ శారీకి ప్లెయిన్ కుర్తా పర్‌ఫెక్ట్ ఎంపిక.

చీరకట్టులోనే కొత్తదనం కనిపిస్తుంది కాబట్టి ఇతరత్రా ఆభరణాల అలంకరణ అవసరం లేదు. సింపుల్‌గా చెవులకు జూకాలను ధరిస్తే సరిపోతుంది. క్రోషెట్ లేదా లేస్ ఫ్యాబ్రిక్ కుర్తాలు కూడా బ్లౌజ్ పార్ట్ (కుర్తా టాప్)కి బాగా నప్పుతాయి. షార్ట్ కుర్తీ వేసుకున్నప్పుడు అంచులు తగిలేలా పవిటను తీయాలి. అలాగే లాంగ్ కుర్తా (నీ లెంగ్త్) ధరించిన్నప్పుడు పవిటను కుర్తా అంచులను తగిలేలా సెట్ చేస్తే స్టైలిష్ లుక్‌తో ఆకట్టుకుంటుంది. షార్ట్ లేదా లాంగ్ కుర్తీలను చీర మీదకు ధరించడం వల్ల ఫార్మల్ లుక్‌తో ఆకట్టుకుంటారు. ప్రత్యేకసభలు, సమావేశాలకూ ఈ లుక్ నప్పుతుంది.

రోజూ పరగడుపునే కొబ్బరి నీళ్లను తాగితే..?

కొబ్బరినీళ్లలో ఎలాంటి ఆరోగ్యకర ప్రయోజనాలు దాగి ఉంటాయో అందరికీ తెలిసిందే. చాలా మంది కొబ్బరి నీళ్లను కేవలం ఎండాకాలంలో మాత్రమే.. దాహం తీర్చుకోవడం కోసం, శక్తి కోసం తాగుతారు. కానీ నిజానికి ఈ నీళ్లను ఏ కాలంలో అయినా తాగవచ్చు. ఎప్పుడు తాగినా మనకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పలు అనారోగ్య సమస్యలు నయమవుతాయి. ఈ క్రమంలోనే నిత్యం ఉదయాన్నే పరగడుపున ఒక గ్లాస్ కొబ్బరి నీళ్లను తాగితే ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

1. రోజూ పరగడుపున కొబ్బరి నీటిని తాగడం వల్ల శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరంలో ఉండే క్రిములు నాశనమవుతాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. ఏ వ్యాధి వచ్చినా తట్టుకునే శక్తి శరీరానికి లభిస్తుంది.
2. కొబ్బరి నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరం అంతర్గతంగా శుభ్రమవుతుంది. శరీరంలో ఉండే బాక్టీరియా, వైరస్‌లు బయటకు వెళ్లిపోతాయి. శరీరం క్లీన్ అవుతుంది. అలాగే మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు రావు. మూత్ర నాళాలు, కిడ్నీల్లో ఉండే రాళ్లు కరిగిపోతాయి.
3. కొబ్బరి నీళ్లను రోజూ తాగితే శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. రోజంతా యాక్టివ్‌గా ఉంటారు. ఏ పని ఎంత సేపు చేసినా త్వరగా అలసిపోరు. శారీరక శ్రమ చేసే వారు, వ్యాయామం చేసే వారు ఉదయాన్నే కొబ్బరినీళ్లను తాగడం వల్ల అమితమైన శక్తిని పొందవచ్చు.
4. కొబ్బరి నీళ్లను రోజూ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. చర్మంపై ఉండే మచ్చలు పోతాయి. చర్మం మృదువుగా మారుతుంది.
5. కొబ్బరి నీళ్లు మన జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తాయి. జీర్ణాశయం, పేగుల్లో ఉండే క్రిములు చనిపోతాయి. అజీర్ణం, గ్యాస్, అసిడిటీ సమస్యలు తగ్గుతాయి.
6. శరీరంలో నీరు అంతా పోయి డీహైడ్రేషన్ బారిన పడే వారికి తలనొప్పి వస్తుంది. దీన్ని తగ్గించుకోవాలంటే ఉదయాన్నే కొబ్బరి నీళ్లను తాగాలి. దీంతో సమస్య రాకుండా ఉంటుంది.
7. తల్లి పాలలో ఉండే లాక్టిక్ యాసిడ్ కొబ్బరి నీళ్లలో కూడా ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు. కనుక ఈ నీళ్లను పిల్లలు తాగితే వారు మానసికంగా, శారీరకంగా బాగా ఎదుగుతారు. వారికి చక్కని పోషణ లభిస్తుంది.
8. గర్భిణీలు నిత్యం కొబ్బరి నీళ్లు తాగడం వల్ల గర్భాశయంలో ఉన్న సమస్యలు పోతాయి. దీంతో గర్భాశయంలో ఉండే బిడ్డకు ఆరోగ్యం కలుగుతుంది. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.

ఈ అలవాట్లపై శ్రద్ధ పెట్టండి.. మొటిమలు అవే తగ్గిపోతాయి..



ప్రజలు తరచుగా మొటిమలను చర్మ సమస్యగా భావిస్తారు. కానీ, వాస్తవానికి, ముఖం యొక్క వివిధ భాగాలలో మొటిమలు, పగుళ్లు శరీరంలో జరుగుతున్న అనేక సమస్యలకు సంకేతం. జిడ్డు చర్మం, మూసుకుపోయిన రంధ్రాలు, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, మంట, హార్మోన్ల మార్పులు, ఆహారం, ఒత్తిడి మొదలైన అనేక కారణాల వల్ల ముఖంపై మొటిమలు వస్తాయి.

మొటిమల సమస్య కారణంగా కొంతమంది అమ్మాయిలు తీవ్రంగా బాధపడుతుంటారు. వాటిని తొలగించుకోవడానికి రకరకాల క్రీములు ఉపయోగిస్తుంటారు. కొంతమందికి ముఖం నిండా మొటిమలే కనిపిస్తాయి.. అలాంటి వారు వాటిని తొలగించుకోవడానికి తెగ తిప్పలు పడుతుంటారు. అయితే, అసలు ముఖంలోని వివిధ భాగాలలో మొటిమలు ఎందుకు వస్తాయి? వాటిని ఎలా తగ్గించుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

నుదుటిపై మొటిమలు:

జీర్ణక్రియ సమస్యల వల్ల నుదిటిపై మొటిమలు రావచ్చు.

మానసిక ఒత్తిడి వల్ల కూడా నుదుటిపై మొటిమలు వస్తాయి.

నిద్రలేమి కూడా నుదిటిపై పగుళ్లు ఏర్పడుతుంది.

ముక్కుపై మొటిమలు:

ముక్కు దగ్గర మొటిమలు హార్మోన్ల మార్పుల వల్ల రావచ్చు.

రక్త ప్రసరణ సరిగా జరగకపోవడం లేదా రక్తపోటు కారణంగా ముక్కు దగ్గర మొటిమలు వస్తాయి.

బుగ్గపై మొటిమలు:

బుగ్గలపై మొటిమలు తరచుగా దుమ్ము, ధూళి, కాలుష్యం కారణంగా సంభవిస్తాయి.

కఠినమైన చర్మ సంరక్షణ ఉత్పత్తులను ఉపయోగించడం వల్ల కూడా బుగ్గలపై పగుళ్లు ఏర్పడతాయి.

గడ్డంపై మొటిమలు:

గడ్డం మీద మొటిమలు సాధారణంగా హార్మోన్ల అసమతుల్యత కారణంగా వస్తాయి, ముఖ్యంగా పీరియడ్స్ సమయంలో వస్తాయి. శరీరంలో నీరు లేకపోవడం వల్ల కూడా గడ్డం మీద పగుళ్లు ఏర్పడతాయి.

దవడపై మొటిమలు:

చర్మ సంరక్షణ దినచర్య లేదా ధూళి కారణంగా ఏర్పడిన రంధ్రాలు కూడా ఈ ప్రాంతంలో మొటిమలకు కారణమవుతాయి.

ముఖ్యంగా స్త్రీలకు పీరియడ్స్ సమయంలో ఈ ప్రాంతంలో మొటిమలు కనిపిస్తాయి.

ఈ అలవాట్లపై శ్రద్ధ పెట్టండి:

జీవనశైలి, ఆహారం, ఒత్తిడి, నిద్ర, చర్మ సంరక్షణ అలవాట్లపై శ్రద్ధ పెట్టడం ద్వారా మొటిమల సమస్యను తగ్గించుకోవచ్చు. కానీ, మొటిమలు నిరంతరంగా, ఎక్కువగా ఉంటే అప్పుడు చర్మ నిపుణుడిని సంప్రదించాలి.

దోశలు అంటుకోకుండా రావాలంటే...



ఒక్కోసారి దోశలు వేసినపుడు అవి పెనానికి అతుక్కుపోతుంటాయి. వాటిని పెనం నుంచి తీయడానికి ఇబ్బందిగా అనిపిస్తుంటుంది. అలాగని నాన్‌స్టిక్ పాన్‌లను ఉపయోగించడం..... ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దోశలు పెనానికి అంటుకోకుండా మంచి రంగులో క్రిస్పీగా రావాలంటే ఏ చిట్కాలు పాటించాలో తెలుసుకుందాం!

దోశలు అంటుకోకుండా రావాలంటే...

ఒక్కోసారి దోశలు వేసినపుడు అవి పెనానికి అతుక్కుపోతుంటాయి. వాటిని పెనం నుంచి తీయడానికి ఇబ్బందిగా అనిపిస్తుంటుంది. అలాగని నాన్‌స్టిక్ పాన్‌లను ఉపయోగించడం..... ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. దోశలు పెనానికి అంటుకోకుండా మంచి రంగులో క్రిస్పీగా రావాలంటే ఏ చిట్కాలు పాటించాలో తెలుసుకుందాం!

- ముందుగా పెనాన్ని జిడ్డు లేకుండా నున్నగా శుభ్రం చేసుకోవాలి. తరవాత స్టవ్ మీద పెట్టి చిన్న మంట మీద వేడి చేయాలి. పెనం మీద నీళ్లు చల్లితే చిటపటమంటూ వెంటనే ఆవిరైపోవాలి. అప్పుడే దోశ వేయడానికి పెనం అనుకూలంగా ఉంటుంది. ఒక పెద్ద ఉల్లిపాయను మధ్యకు కోసి దానితో పెనమంతా రుద్దాలి. తరవాత ఒక గంటెతో దోశ పిండిని పెనం మధ్యలో వేసి గుండ్రంగా వేగంగా రుద్దుతూ పెనమంతా పరచాలి. ఈ దోశ మీద కొన్ని నూనె చుక్కలు వేయాలి. మంట మధ్య స్థాయిలో ఉండేలా చూసుకుంటే ఒక నిమిషంలో చుట్టూ ఎర్రగా కాలి దోశ సులభంగా పెనం నుంచి విడివడుతుంది.
- ఒక గిన్నెలో గ్లాసు నీళ్లు తీసుకుని మూడు చెంచాల నూనె వేసి బాగా కలపండి. చిన్న గుడ్డ ముక్కను గుండ్రంగా మడిచి ఈ మిశ్రమంలో ముంచి దానితో వేడిగా ఉన్న పెనం మీద రుద్దాలి. తరవాత దోశ వేస్తే పెనానికి అంటుకోకుండా ఉంటుంది.
- పెనం వేడెక్కిన తరవాత దానిమీద అర చెంచా నూనె వేయాలి. ఒక బంగాళదుంపను తీసుకుని మధ్యకు కోసి ఒక భాగం మీద చాకుతో గాట్లు పెట్టి దానితో పెనమంతా నూనె అంటుకునేలా రుద్దాలి. తరవాత దోశ వేస్తే చక్కగా వేగి పెనం నుంచి సులువుగా వచ్చేస్తుంది.
- పెనాన్ని ఉపయోగించడానికి ముందు దాని మీద కొంచెం ఉప్పు వేసి ఐస్ ముక్కతో బాగా రుద్దాలి. దీనివల్ల పెనం పూర్తిగా శుభ్రమై పిండి అంటుకోకుండా దోశలు చక్కగా వస్తాయి.
- దోశల పిండిలో చిటికెడు పంచదార కలిపితే దోశలు ఎరుపు రంగులో వేగి పెనానికి అంటుకోవు. దోశల పిండి కోసం పప్పు, బియ్యం నానబెట్టేటపుడే అందులో ఒక చెంచా మెంతులు కలపడం వల్ల కూడా మంచి ప్రయోజనం కనిపిస్తుంది.

మూడు రోజుల లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన సూచీలు..

న్యూఢిల్లీ-నవభూమి: భారతీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. వరుసగా మూడు సెషన్లలో లాభపడ్డ సూచీలు శుక్రవారం నష్టాల్లోకి జారుకున్నాయి. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ప్రపంచ మార్కెట్లలో మందగమనం నేపథ్యంలో మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. ఆ తర్వాత సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. క్రితం సెషన్ (77,042.82)తో పోలిస్తే 77,069.19 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 77,069.19 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 76,263.29 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 423.49 పాయింట్ల నష్టంతో 76,619.33 వద్ద ముగిసింది.

నిఫ్టీ 108.60 పాయింట్లు పతనమై.. 23,203.20 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,975 షేర్లు లాభపడగా.. మరో 1,797 షేర్లు పతనమయ్యాయి. ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, విప్రో నిఫ్టీలో నష్టాలను చవిచూశాయి. బీపీసీఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందాల్కో ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, హిందాల్కో ఇండస్ట్రీస్ ఉన్నాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఐటీ, బ్యాంక్ సూచీలు ఒక్కొక్కటి 2శాతం పతనం కాగా.. ఆయిల్, గ్యాస్, పవర్, ఎఫ్ఎంసీజీ, పీఎస్‌యూ క్యాపిటల్ గూడ్స్, రియాలిటీ, మెటల్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి.

మూడు శాతం వృద్ధి చెందిన రిలయన్స్ షేర్.. కారణమిదే..!

న్యూఢిల్లీ-నవభూమి: దేశీయ స్టాక్ మార్కెట్లో శుక్రవారం రిలయన్స్ షేర్లు దాదాపు మూడు శాతం లాభాలతో ముగిశాయి. గురువారం రిలయన్స్ ఇండస్ట్రీస్ మూడో త్రైమాసికంలో 7.4శాతం నికర లాభం గడించిన సంగతి తెలిసిందే. బీఎస్ఈలో రిలయన్స్ షేర్ 2.57 శాతం వృద్ధితో రూ.1301.30 వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.44శాతం పుంజుకుని రూ.1,3265.10లకు దూసుకెళ్లింది. మరోవైపు ఎన్ఎస్ఈలో రిలయన్స్ షేర్ 2.64శాతం వృద్ధితో రూ.1,300 వద్ద స్థిర పడింది. అంతర్గత ట్రేడింగ్‌లో 4.70 శాతం వరకూ వృద్ధితో రూ.1,326 వరకూ పెరిగింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.44,115.55 కోట్లు పెరిగి రూ.17,60,967.69 కోట్లకు చేరుకుంది. బీఎస్ఈలో 15.14 లక్షల షేర్లు, ఎన్ఎస్ఈలో 293.66 లక్షల షేర్లు ట్రేడయ్యాయి.

రిటైల్ బిజినెస్ పుంజుకోవడం, టారిఫ్‌ల పెంపుతో జియో ఆదాయం పెంపు, ఆయిల్ అండ్ గ్యాస్‌తో కూడిన పెట్రో కెమికల్ బిజినెస్ నికరంగా లాభాలు గడించడంతో డిసెంబర్ త్రైమాసికంలో రిలయన్స్ 7.4 శాతం వృద్ధితో రూ.18,540 కోట్ల నికర లాభం గడించింది. ఏడాది క్రితం అంటే 2023-24 తృతీయ త్రైమాసికంలో రూ.17,265 కోట్ల నికర లాభం పొందింది.

31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు..!



న్యూఢిల్లీ-నవభూమి: పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 31 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పిస్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ నాలుగో తేదీన ముగుస్తాయి. తొలి విడత సమావేశాలు ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 13 వరకూ, మలి విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ నాలుగో తేదీ వరకూ కొనసాగుతాయి.

ఈసారి జీడీపీ 6.4 శాతమే.. భారత్ వృద్ధికి ఫిక్కీ కోతలు

న్యూఢిల్లీ-నవభూమి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) భారత జీడీపీ వృద్ధిరేటు 6.4 శాతంగానే ఉండొచ్చని గురువారం దేశీయ వ్యాపార, పారిశ్రామిక సంఘం ఫిక్కీ ఎకనామిక్ ఔట్‌లుక్ సర్వే అంచనా వేసింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉంటుందని పేర్కొనగా.. ఇప్పుడు అర శాతానికిపైగా కుదించడం గమనార్హం. ఇక 2023-24 దేశ జీడీపీ వృద్ధిరేటు 8.2 శాతం గా ఉన్నది. ఈ క్రమంలో తాజా అంచనా మరింతగా వృద్ధిపై అనుమానాల్ని రేకెత్తిస్తున్నది. గత నెల డిసెంబర్‌లో ప్రముఖ ఆర్థికవేత్తలు, బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగ నిపుణుల నుంచి సేకరించిన స్పందనలు, అభిప్రాయాల ఆధారంగా ఈ సర్వేను ఫిక్కీ చేపట్టింది.

ఒడిదొడుకులు

అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై ఎలా ఉంటుందన్న దానిపై నిపుణులు స్పందిస్తూ.. స్వల్ప కాలంలో ఎగుమతులు, విదేశీ పెట్టుబడులు మందగించవచ్చన్నారు. ఇక అధిక సుంకాలు, వీసా నిబంధనలు కూడా కొంత ఇబ్బందికరమేనన్నారు. రూపాయి మారకం విలువ స్థిరత్వాన్ని కోల్పోవచ్చని చెప్తున్నారు. ఇదిలావుంటే వ్యవసాయోత్పత్తి పెంపు, మెరుగైన గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, గిడ్డంగుల వ్యవస్థ బలోపేతం వంటివి ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను తగ్గించగలవని సూచించారు.

రూపాయల్లో విదేశీ చెల్లింపులకు లైన్ క్లియర్

న్యూఢిల్లీ-నవభూమి: విదేశీ చెల్లింపుల లావాదేవీలను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరింత సులభతరం చేసింది. ఇందుకోసం 1999 నాటి విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) నిబంధనలను సవరించింది. దీంతో కొన్ని అంతర్జాతీయ చెల్లింపులు మన రూపాయలు లేదా ఆయా దేశాల కరెన్సీల్లో చెల్లించేందుకు అవకాశం ఏర్పడింది. డాలర్‌తో రూపాయి మారకం రేటు నేలచూపులు చూస్తున్న సమయంలోనే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. స్థానిక కరెన్సీల్లో చెల్లింపులను అనుమతించేందుకు ఆర్‌బీఐ ఇప్పటికే యూఏఈ, ఇండోనేషియా, మాల్దీవులతో ఒప్పందాలు కుదుర్చుకుంది. వాణిజ్య లావాదేవీల్లో రూపాయి చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ 2022 జూలైలోనే స్పెషల్ రూపీ వోస్ట్రో అకౌంట్ (ఎస్ఆర్‌వీఏ) పేరుతో ప్రత్యేక ఖాతా తీసుకొచ్చింది. దాంతో అనేక విదేశీ బ్యాం కులు భారత్‌లోని బ్యాంకుల్లో ఈ ఖాతాలు తెరిచాయి.

ఇది పెద్దది, ఇది ఒక ఎస్‌యువి.. ఇది ఒక ఈవీ- ఇది ఒక బీఎండబ్ల్యూ

న్యూఢిల్లీ-నవభూమి: వినియోగదారులు EV ప్రయాణాలను సౌకర్యవంతంగా ప్లాన్ చేసుకునేందుకు స్మార్ట్ ఇ-రౌటింగ్ ఛార్జింగ్ కన్సైర్జ్‌ను పరిచయం చేస్తోంది.

ఆటో ఎక్స్‌పో 2025లో ఇండియా ఫస్ట్- ఎవర్ BMW X లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేసింది. ఈ కారును నేటి నుంచి భారతదేశం అంతటా BMW డీలర్‌షిప్‌లలో బుక్ చేసుకోవచ్చు.'మేడ్ ఇన్ ఇండియా'గా నుంచి మొదటి ఎలక్ట్రిక్ వాహనంగా లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ నిలిచింది. చెన్నైలోని BMW గ్రూప్ ప్లాంట్‌లో స్థానికంగా ఉత్పత్తి చేసిన BMW X1 లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ ప్రత్యేకంగా eDrive20L డ్రైవ్‌ట్రెయిన్‌లో అందుబాటులో ఉంది.విక్రమ్ పవా, ప్రెసిడెంట్ గ్రూప్ ఇండియా మాట్లాడుతూ, "నేడు, మొట్టమొదటి లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్‌ను విడుదల చేయడం ద్వారా భారతీయ ప్రీమియం ఆటోమోటివ్ విభాగంలో ఒక విప్లవానికి నాంది పలికింది. ఇది పెద్దది, ఇది ఒక %ాఖఎ%, ఇది ఒక ఇది ఒక అదే విధంగా లాంగ్ వీల్‌బేస్ నిత్యం, మీ మార్గంలో ఆధిపత్యం చెలాయించేందుకు సిద్ధంగా ఉంటుంది. ఆచరణాత్మకత స్థిరత్వాన్ని అందించే ప్రీమియం సమర్పణ, అన్నీ ఒకే ప్యాకేజీలో, ఇది మీ మొదటి స్పష్టమైన ఎంపికగా చేస్తుంది. స్థలం, సౌకర్యం బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తూ, ఇది కొత్త భారత్ పెరుగుతున్న ఆకాంక్షలకు సరైన ప్రీమియం అదేవిధంగా, నుంచి వచ్చిన మొట్టమొదటి 'మేడ్ ఇన్ ఇండియా' లాంగ్ వీల్‌బేస్ ఆవిష్కరణ శ్రేష్ఠత కొత్త యుగాన్ని ఆహ్వానిస్తోంది. దీని గురించి పవా మరింత వివరిస్తూ, "ఫస్ట్-ఎవర్ లాంగ్ వీల్‌బేస్ కర్వ్ కన్నా ముందుండే, రాజీపడని ఆధునిక జీవనశైలి కలిగిన వ్యక్తులకు అనువైనది. ఇది ఇండియా స్మార్ట్ ఫైనాన్షియల్ ప్లాన్స్, డెస్టినేషన్ ఛార్జింగ్, స్మార్ట్ ఇ-రౌటింగ్, ఛార్జింగ్ కన్సైర్జ్ వంటి కొత్త సేవలతో విస్తృతమైన EV పర్యావరణ వ్యవస్థతో కూడిన సమగ్ర పరిష్కారాన్ని అందించడం ద్వారా మీ అనుభవాన్ని అధిగమించడానికి సిద్ధంగా ఉంది. ఇందులో చాలా సబ్‌స్టెన్స్ నిండి ఉండటంతో, X లాంగ్ వీల్‌బేస్ 'ది వన్' ఆకాంక్షాత్మక SUV అని వివరించారు. మొట్టమొదటి లాంగ్ వీల్‌బేస్ ఆల్ ఎలక్ట్రిక్ eDrive20LM స్పోర్ట్ ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర INR 49,00,000.

ఇన్‌వాయిస్ సమయంలో ఉన్న ధరలు వర్తిస్తాయి. ఎక్స్-షోరూమ్ ధర (కాంపన్సేషన్ సెస్‌తో సహా)తో వర్తిస్తుంది కానీ రోడ్ ట్యాక్స్, ట్యాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ స్టాట్యుటరీ ట్యాక్సెస్/ఫీస్, ఇతర లోకల్ ట్యాక్స్/సెస్ లెవీస్ ఇన్‌సూరెన్స్ ఇందులో కలిసి ఉండదు. ధరలు ఎంపికలు ముందస్తు నోటీసు లేకుండా మారవచ్చు.

భారీగా పతనమైన ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు.. 625.871 బిలియన్ డాలర్లకు పరిమితం..!

న్యూఢిల్లీ-నవభూమి: భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు భారీగా తగ్గాయి. ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారెక్స్ రిజర్వు నిల్వలు 8.714 బిలియన్ డాలర్లు పతనమై 625.871 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం తెలిపింది. ఈ నెల మూడో తేదీతో ముగిసిన వారంలోనూ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 5.693 బిలియన్ డాలర్లు పతనమై 634.585 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ వెల్లడించింది. గత కొన్ని వారాలుగా ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు తగ్గుతూ వస్తున్నయి. అంతర్జాతీయంగా ఫారెక్స్ మార్కెట్లో అనిశ్చితి నెలకొన్నప్పుడు రూపాయి విలువ పతనం కాకుండా ఆర్బీఐ బహిరంగ మార్కెట్లో డాలర్లు విక్రయిస్తున్నది. 2024 సెప్టెంబర్ నెలాఖరులో ఫారెక్స్ రిజర్వు నిల్వలు రూ.704.885 బిలియన్ డాలర్లతో జీవిత కాల గరిష్ఠాన్ని తాకాయి.

ఈ నెల పదో తేదీతో ముగిసిన వారానికి ఫారిన్ కరెన్సీ అసెట్స్ 9.469 బిలియన్ డాలర్లు తగ్గిపోయి 536.011 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్బీఐ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

బంగారం రిజర్వు నిల్వలు 792 మిలియన్ డాలర్లు క్షీణించి 67.883 బిలియన్ డాలర్ల వద్ద స్థిర పడ్డాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్‌ఎస్).. 33 మిలియన్ డాలర్లు పడిపోయి 17.781 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్)లో భారత్ ఫారెక్స్ రిజర్వ్ నిల్వలు 4 మిలియన్ డాలర్లు పతనమై 4.195 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని ఆర్బీఐ వెల్లడించింది.

మార్కెట్ అంచనాలు బ్రేక్.. తృతీయ త్రైమాసికంలో విప్రో రూ.3,354 కోట్ల నికర లాభం.. రూ.6 ఇంటరిం డివిడెండ్..!

న్యూఢిల్లీ-నవభూమి: ప్రముఖ ఐటీ దిగ్గజం విప్రో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం ఆర్థిక ఫలితాల్లో మార్కెట్ అంచనాలను బ్రేక్ చేసింది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సర డిసెంబర్ త్రైమాసికంలో 24.4 శాతం వృద్ధితో రూ.3,354 కోట్ల నికర లాభం గడించింది. త్రైమాసికం ప్రాతిపదికన విప్రో 4.6 శాతం లాభాలు పొందింది. అయితే కంపెనీ ఆదాయం మాత్రం స్వల్పంగా 0.5శాతం వృద్ధితో రూ.22, 319 కోట్లుగా కొనసాగింది. మార్కెట్ అంచనాలను బ్రేక్ చేసిన నేపథ్యంలో వాటాదారులకు విప్రో తన షేర్‌పై రూ.6 ఇంటరిమ్ డివిడెండ్ ఇస్తున్నట్లు శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. అయితే, మార్చి త్రైమాసికం గైడెన్స్ ప్రకారం నికరలాభం ఒకశాతం తగ్గొచ్చునని అంచనా వేసింది. ఐటీ సర్వీసెస్ బిజినెస్ నుంచి 2,602 మిలియన్ల డాలర్ల నుంచి 2,665 మిలియన్ల డాలర్ల మధ్య ఆదాయం లభిస్తుందని పేర్కొంది. గత 12 నెలల్లో సంస్థ నుంచి ఉద్యోగుల అట్రిక్షన్లు 15.3శాతంగా నమోదయ్యాయి. సెప్టెంబర్ త్రైమాసికంలో 14.5 శాతం అట్రిక్షన్లు రికార్డయ్యాయి.

ఇక షేర్‌పై రూ.6 ఇంటరిం డివిడెండ్ జారీకి ఈ నెల 28వ తేదీని ఖరారు చేసినట్లు విప్రో తెలిపింది. వచ్చేనెల 15న ఇంటరిం డివిడెండ్ చెల్లిస్తుంది. ఇంతకు ముందు 2023 జనవరి, 2024 జనవరిల్లో రూపాయి,2022 ఏప్రిల్‌లో రూ.5 ఇంటరిం డివిడెండ్ చెల్లించింది. ఆర్థిక ఫలితాల వెల్లడి నేపథ్యంలో శుక్రవారం విప్రో షేర్ 2.15 శాతం పతనంతో రూ.281.85 వద్ద ముగిసింది. బీఎస్ఈలో ఇంట్రాడే ట్రేడింగ్‌లో రూ.288.05 నుంచి రూ.280.75 మధ్య తచ్చాడింది.

తమ 3వ ఎడిషన్‌తో తిరిగి వచ్చిన అనుభవపూర్వమైన మ్యూజిక్ ఫెస్టివల్ - రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్

న్యూఢిల్లీ-నవభూమి:ఇంతకు ముందు రెండు ఎడిషన్స్ యొక్క సంచలనాత్మక విజయంతో, సీగ్రమ్ రాయల్ స్టాగ్ అనుభవపూర్వకమైన మ్యూజిక్ ఫెస్టివల్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ను మళ్లీ వాపసు తెచ్చింది. ఈ ఉత్సవం బాలీవుడ్ హిప్-హాప్ మ్యూజిక్ యొక్క విభిన్నమైన శైలులు రెండిటిని సంబరం చేస్తుంది. కొత్త బీట్స్ సహజమైన సౌండ్ స్కేప్ తో, ఈ ఏడాది శ్రేణిలో ప్రముఖ కళాకారులైన అర్మాన్ మాలిక్, అమిత్ త్రివేది, నీతి మోహన్, నిఖిత గాంధీ, రఫ్తార్, ఇక్కా డిజే యోగి ఉన్నారు.జనవరి 2025: సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్ లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ జనవరి 14, 2025న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది, బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్ లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది.వినియోగదారులు పాల్గొనడానికి కీలకమైన మూలస్తంభంగా బ్రాండ్ కోసం మ్యూజిక్ నిలిచింది. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ బాలీవుడ్ శాశ్వతమైన శ్రావ్య గీతాలను హిప్-హాప్ ఉత్సాహంతో ఎంతో ధైర్యంగా కలిపింది. నేటి తరం, జనరేషన్ లార్జ్ యొక్క ఒరిజినల్ సౌండ్ ను తయారు చేసింది. ఫెస్టివల్ యొక్క విలక్షణమైన రూపం ట్రెండ్స్ ను అనుసరించడానికి బదులు ట్రెండ్ ను సృష్టించే నేటి యువతకు అనుగుణంగా ఉండే విలక్షణమైన సౌండ్ ను తయారు చేసింది.

ఫెస్టివల్ నాలుగు ప్రధాన యువ కేంద్రాలు %-% హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్ గౌహతిలలో ప్రయాణించింది - ఆధునిక పరస్పర ప్రతిచర్య అనుభవాలతో పాటు ప్రధానమైన సంగీత కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది. వివిధ నగరాల నుండి సుమారు 1 లక్షమంది సంగీత ప్రియుల్ని ఇంతకు ముందు రెండు ఎడిషన్స్ ఆకర్షించాయి డిజిటల్ ప్లాట్ ఫాంలలో 200 మిలియన్ ంవ్యూస్ ను ఉత్పన్నం చేసాయి. కార్యక్రమానికి హాజరైన వారు ఆర్ట్ ఇన్ స్టలేషన్స్, టెక్నాలజీ మద్దతుతో వ్యక్తిగత సందేశాలు పంపించడం వంటి వాటిలో పాల్గొనవచ్చు. ఇంకా, ప్రముఖ స్థానిక కళాకారులచే ప్రదర్శనలు ఉంటాయి.

ఈ ఏడాది, ప్లాట్ ఫాం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ కి మొదటిసారి గేమింగ్ అనుభవం తీసుకువచ్చే ఆధునిక మార్కెటింగ్ ఏజెన్సీ %ూఎజూజవతీంవ ణవీ× ్రాబశ్రీంవ%తో కూడా అనుసంధానం చెందింది. యువత పోకడలను గేమింగ్ వినోదం యొక్క కూడలిని గుర్తించడంలో తమ నైపుణ్యాన్ని వినియోగించి, ప్రముఖ గేమింగ్ ఇన్ ఫ్లూయన్సర్స్ బృందం రూపొందించబడింది. ఈ బృందం ప్రతి నగరంలో ప్రేక్షకులలో సంచలనం కలిగిస్తుంది. ఈ ఇన్ ఫ్లూయన్సర్స్ ఉత్సాహవంతమైన 24 గేమింగ్ షోడౌన్ లో పాల్గొంటుంది, హైదరాబాద్, ముంబయి గురుగ్రామ్ లకు అత్యంత ఉత్సాహవంతమైన పోటీని తెస్తుంది. కార్యక్రమంలో షోడౌన్స్, లోతైన గేమ్ ప్లే, లైవ్లీ బాంటర్ వాస్తవిక సమయంలో ప్రజలతో సంభాషించడం, గేమింగ్, మ్యూజిక్ లైవ్ వినోదంలో నిరంతరంగా కలిసిపోయే లీనమయ్యే అనుభవం కలిగిస్తుంది.

లైవ్ కార్యక్రమాలకు అనుబంధంగా, బ్రాండ్ ఇన్-స్టూడియో సహకారాలు అందచేస్తుంది, శ్రావ్యమైన సంగీతం హిప్-హాప్ అంశాలతో మిశ్రమం చెందే ఒరిజినల్ ట్రాక్స్ ను సృష్టిస్తుంది. డిజిటల్ ప్లాట్ ఫాంలలో వీడియోలతో పాటు సింగిల్స్ గా ఇవి విడుదలవుతాయి.కార్తీక్ మొహీంద్రా, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పెర్నాడ్ రికార్డ్ ఇండియా లో గ్లోబల్ బిజినెస్ డవలప్ మెంట్ హెడ్ ఇలా అన్నారు, "ప్రజలను ఐక్యం చేయడానికి స్వచ్ఛమైన మేజిక్ యొక్క క్షణాలను సృష్టించడానికి మ్యూజిక్ యొక్క విశ్వజనీయ భాషకు ప్రత్యేకించి లైవ్ అనుభవాలలో, ఈ విశేషమైన శక్తిని కలిగి ఉంది. రాయల్ స్టాగ్ యువతకు మ్యూజిక్ ను తమ కీలకమైన అభిరుచి మూల స్థంభంగా సంబరం చేయడం కొనసాగిస్తోంది. ఇప్పుడు, మేము రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ విడుదల చేస్తున్న సందర్భంలో, ఉత్తేజభరితమైన కొత్త సౌండ్ స్కేప్తో అనుభవాన్ని పెంచడానికి సిద్ధంగా ఉంది, ఆర్ట్ సాంస్కృతిక అనుభవాలతో పాటు హిప్-హాప్ సంచలనాత్మకమైన బీట్స్ తో బాలీవుడ్ మెలొడీస్ ను మిశ్రమం చేస్తూ బ్రాండ్ లివింగ్ ఇట్ లార్జ్ సిద్ధాంతానికి ఉదాహరణగా నిలిచింది."

ఇంటిగ్రేటెడ్ లా ప్రోగ్రామ్‌కు అడ్మిషన్లను ప్రకటించిన చెన్నైలోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయం

SHIV NA
FOUNDA

న్యూఢిల్లీ-నవభూమి: చెన్నైలోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయం 2024లో శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లాను ప్రారంభించగా, ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్.ఎల్.బి. ప్రోగ్రామ్ రెండవ ఇన్‌కమింగ్ బ్యాచ్ కోసం దరఖాస్తులను స్వీకరిస్తోంది. నైతిక, ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన, సామాజికంగా బాధ్యతాయుతమైన న్యాయ నిపుణులను పెంపొందించడంపై దృష్టి సారించిన ఈ కార్యక్రమం ట్రూ-బ్లూ లిబరల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్‌ను చట్టపరమైన నైపుణ్యాలపై దృష్టి సారించే ప్రత్యేకమైన బోధనతో మిళితం చేస్తుంది. దరఖాస్తులను apply.snuchennaiadmissions.comలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయవచ్చు.

శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లా భారతదేశంలో న్యాయ విద్యను పునర్నిర్వచించాలనే శివ్ నాడార్ ఫౌండేషన్ దార్శనికతలో భాగంగా నెలకొల్పారు. ఇది విమర్శనాత్మక ఆలోచన, విశ్లేషణాత్మక నైపుణ్యాలు చట్టపరమైన సమస్యలపై ప్రపంచ దృక్పథాన్ని అభివృద్ధి చేసేలా రూపొందించారు. విద్యార్థులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు చక్కగా సిద్ధమయ్యారని నిర్ధారిస్తుంది. ఆచరణాత్మక అవగాహనను పెంపొందించేందుకు, అధ్యాపకులలో 20% మంది ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ న్యాయ నిపుణులను కలిగి ఉంది. వారు తరగతి గదిలోకి వాస్తవ ప్రపంచ ఇన్‌సైట్లను తీసుకువస్తారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పరివర్తన లక్ష్యాలను డీన్, ప్రొఫెసర్ శివ్ స్వామినాథన్ వివరిస్తూ, "శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లాను మా ప్రపంచ స్థాయి అధ్యాపక బృందం ప్రత్యేకంగా ఉంచుతారు. వీరిని ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, హార్వర్డ్, ప్రిన్స్‌టన్, యేల్ తదితర ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ఎంపిక చేసుకున్నాము. సముచిత, శాశ్వతమైన అధిక ఉపాధినిచ్చే నైపుణ్యాలను అందించేందుకు మేము ప్రాధాన్యత ఇస్తున్నాము. మా ప్రత్యేక పాఠ్యాంశాలు సంక్లిష్టమైన చట్టపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు, సమాజంలో అర్థవంతమైన మార్పును కొనసాగించేలా, విద్యార్థులను శక్తివంతం చేయడానికి ప్రయత్నిస్తాయి" అని వివరించారు.

శివ్ నాడార్ స్కూల్ ఆఫ్ లా విద్యార్థులకు వార్షిక ఇంటర్న్‌షిప్‌లు, అంకితమైన ప్లేస్‌మెంట్ బృందం ద్వారా విస్తృతమైన కెరీర్ మద్దతును అందిస్తుంది. వారిని వారి మొదటి ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా జీవితాంతం న్యాయవాద వృత్తికి సిద్ధం చేస్తుంది. శివ్ నాడార్ విశ్వవిద్యాలయం చెన్నై క్యాంపస్ 230 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, అత్యాధునిక గ్రంథాలయాలు, ప్రపంచ స్థాయి పరిశోధన సౌకర్యాలతో వనరులు మేధో వాతావరణం నుంచి కూడా విద్యార్థులు ప్రయోజనం పొందుతారు.

అర్హత:

ఈ క్రింది ప్రమాణాలలో ఏదైనా ఒకదాని ఆధారంగా విద్యార్థులు ఇంటర్వ్యూలకు షార్ట్‌లిస్ట్ చేయబడతారు:

CLAT స్కోరు

లేదా

ఏదైనా ప్రధాన లా ప్రవేశ పరీక్ష (సూచక జాబితాలో %LNAT, AILET, SLAT, MH CET% ý², %TN LAWCET, AP LAWCET% ఉన్నాయి)

లేదా..

10 12 తరగతులు. దరఖాస్తు సమయంలో 12వ తరగతి స్కోరు అందుబాటులో లేకపోతే విద్యార్థులు 10వ తరగతి స్కోరుతో దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు గడువు తేదీలు:

దరఖాస్తులు జనవరి 1, 2025 నుంచి అందుబాటులోకి వచ్చాయి. అడ్మిషన్ నిర్ణయాలు రోలింగ్ ప్రాతిపదికన ఉంటాయి.

దరఖాస్తు ప్రక్రియ: తిరిగి చెల్లించని రుసుము రూ.1,500తో దరఖాస్తు ప్రక్రియ సూటిగా ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు వివరణాత్మక సమాచారాన్ని law.snuchennai.edu.in/admissionsలో పరిశీలించి, అడ్మిషన్ల పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

ట్యూషన్ ఫీజు - స్కాలర్‌షిప్: భారతీయ విద్యార్థులకు ట్యూషన్ ఫీజు రూ.4,95,000/-, అదనంగా ఒకేసారి ప్రవేశ రుసుము రూ.20,000. అర్హులైన విద్యార్థులకు ఆర్థికంగా అందుబాటులో ఉండేలా, రాబోయే బ్యాచ్‌లో మూడింట ఒక వంతు మందికి కొన్ని పూర్తి ట్యూషన్ మినహాయింపులతో సహా ఉదారమైన స్కాలర్‌షిప్‌లు అందించనున్నారు. భారతదేశంలో న్యాయ విద్య భవిష్యత్తును రూపొందించే లక్ష్యంతో ఉన్న పరివర్తన కార్యక్రమంలో చేరడానికి కాబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు ప్రోత్సాహాన్ని అందుకుంటారు. విశిష్ట న్యాయవాద వృత్తి వైపు ప్రతిఫలదాయకమైన ప్రయాణాన్ని ప్రారంభించేందుకు ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 | హైదరాబాద్
శనివారం
18 | జనవరి | 2025



ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్: అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ-నవభూమి: ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద స్కామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇది నకిలీ స్కామ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు. కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని అన్నారు.

కాగా, ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడంలేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5 లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ)పై సంతకం చేయాలని డిసెంబర్ 24న ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.

మరోవైపు ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఆయుష్మాన్ భారత్ అమలు కోసం ఒప్పందం చేసుకోవాలన్న ఢిల్లీ హైకోర్టు ఆదేశాలపై స్టే విధించింది. కేంద్రం, ఇతరుల స్పందన కోరుతూ నోటీసులు జారీ చేసింది.

సైఫ్ అలీ ఖాన్ కేసు.. పోలీసుల మరో ట్విస్ట్



న్యూఢిల్లీ-నవభూమి: ప్రముఖ నటుడు సైఫ్ అలీ ఖాన్‌పై దాడి హాట్ టాపిక్‌గా మారింది. దేశంలోని అన్ని చిత్రపరిశ్రమలను ఉలిక్కిపడేలా చేసిన ఈ కేసులో ఒక్కొక్కటిగా సంచలన విషయాలు బయటపడుతున్నాయి. గంటకో మలుపు తిరుగుతున్న ఈ కేసులో తాజాగా ముంబై పోలీసులు మరో బిగ్ ట్విస్ట్ ఇచ్చారు. వాడు వీడు కాదని.. అసలు నిందితుడు తమ అదుపులో లేడంటూ బాంబు పేల్చారు. ఇప్పటివరకు ఎవర్నీ అరెస్ట్ చేయలేన్నారు. సైఫ్ అలీ ఖాన్ కేసులో నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారంటూ ఉదయం కథనాలు వచ్చాయి. దీనిపై పోలీసులు రియాక్ట్ అయ్యారు. పొద్దున బాంద్రా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చిన వ్యక్తికి సైఫ్ మీద దాడితో సంబంధం లేదని స్పష్టం చేశారు. నిందితుడి కోసం తీవ్రంగా గాలిస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. నిందితుడు తమ అదుపులో ఉన్నాడని వస్తున్న పుకార్లలో నిజం లేదని పేర్కొన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవర్నీ అదుపులోకి తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

సైఫ్‌పై దాడి.. అదే జరిగితే.. సంచలన విషయాలు బయటపెట్టిన డాక్టర్లు

న్యూఢిల్లీ-నవభూమి: స్టార్ యాక్టర్ సైఫ్ అలీ ఖాన్‌పై దాడితో ఫిల్మ్ ఇండస్ట్రీ ఒక్కసారిగా ఉలిక్కి పడింది. అతడిపై ఓ దుండగుడు కత్తితో దాడికి తెగబడటం సంచలనంగా మారింది. బాంద్రాలో సంపన్నులు ఉండే ఏరియాలో అంత సెక్యూరిటీ మధ్య సైఫ్ ఇంట్లోకి దుండగులు ఎలా వచ్చాడు? అంత క్రూరంగా ఎలా దాడి చేశాడు? అనే ప్రశ్నలు అందరి మదిని తొలుస్తున్నాయి. ఈ కేసులో నిందితుడ్ని పట్టుకున్న పోలీసులు.. అతడ్ని విచారిస్తున్నారని తెలుస్తోంది. ఈ సమయంలో సైఫ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన డాక్టర్లు.. దాడిపై సంచలన విషయాలు బయటపెట్టారు. అదే జరిగితే ఆయన బతికేవాడు కాదన్నారు. 'ప్రస్తుతం సైఫ్ అలీ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆయన వేగంగా కోలుకుంటున్నారు. సైఫ్ మెల్లిగా నడుస్తున్నారు. భయపడాల్సిందేమీ పనిలేదు. పెరాలసిస్ రిస్క్ కూడా లేదు. ఐసీయూ నుంచి స్పెషల్ రూమ్‌కు షిఫ్ట్ చేశాం. అయితే వారం వరకు ఆయన్ను విజిటర్స్ కలవడానికి లేదు. వెన్ను గాయం కారణంగా ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ఎవర్నీ అనుమతించడం లేదు. ఆయన హాస్పిటల్‌లోకి వచ్చినప్పుడు రక్తంతో తడిసిపోయి ఉన్నారు. అయినా సింహంలా నడుచుకుంటూ వచ్చారు. స్ట్రెచర్ కూడా వాడలేదు. ఆయన రియల్ హీరో. సైఫ్ అదృష్టవంతుడు. ఆయన వెన్నులోకి దిగిన కత్తి మరో 2 మిల్లీమీటర్లు లోపలకు వెళ్లి ఉంటే ప్రాణానికే ప్రమాదం వచ్చేది' అని సైఫ్‌కు చికిత్స అందిస్తున్న లీలావతి హాస్పిటల్ డాక్టర్ నితిన్ నారాయణ్ చెప్పుకొచ్చారు.

కుంభమేళాలో ఈ భక్తులకు ఫ్రీ ఫుడ్, వసతి.. వివరాల కోసం కాల్ చేయండి..

న్యూఢిల్లీ-నవభూమి: ప్రపంచంలో అతిపెద్ద మతపరమైన వేడుకల్లో ఒకటైన మహా కుంభమేళా 2025 ఈసారి ప్రయాగ్‌రాజ్ (ప్రయాగ్ రాజ్)లో ఘనంగా జరుగుతోంది. ఈ పుణ్య సన్నిధిలో గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద భక్తులు పెద్ద ఎత్తున వచ్చి పవిత్ర స్నానాలు చేస్తున్నారు. ఈ మహా కుంభమేళా 2025 జనవరి 13న మొదలుకాగా, ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో దాదాపు 45 కోట్ల మంది భక్తులు ఇక్కడికి రానున్నట్లు అధికారులు అంచనా వేశారు.

ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున వస్తున్న భక్తులకు సౌకర్యవంతమైన వసతి, ఆహారం, వైద్య సేవలు అందించడం కీలకమైన అంశంగా మారింది. ఈ నేపథ్యంలో రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ రాష్ట్ర భక్తులకు ఈ కుంభమేళాలో ఉచిత వసతి, ఆహారం, వైద్య సేవలు అందించనున్నట్లు ప్రకటించారు. కుంభమేళా 2025లో రాజస్థాన్ భక్తుల కోసం ప్రత్యేకంగా 'రాజస్థాన్ మండపం'ను ఏర్పాటు చేసినట్లు ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తెలిపారు. ఈ మండపంలో భక్తులు ఉచితంగా ఆహారం, వసతి పొందవచ్చన్నారు.

ఏర్పాట్లు ఎలా ఉన్నాయంటే..

ఇందులో 49 టెంట్లు, 30 పడకల డార్మిటరీ, డబుల్ బెడ్ లెట్యూస్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఈ ఏర్పాట్లు మహా కుంభమేళాలో పాల్గొనే భక్తులకు మరింత సౌకర్యాన్ని కల్పించేందుకు రూపొందించబడ్డాయి. ప్రత్యేకంగా రాజస్థాన్ నుంచి వచ్చే భక్తులకు మౌని అమావాస్య, బసంత పంచమి, మాఘ పూర్ణిమ, మహాశివరాత్రి వంటి ముఖ్యమైన వేళల్లో సహాయం అందించనున్నారు. ఈ సమయంలో భక్తులు రాజ స్నానంతో పాటు ప్రత్యేక పూజలు చేసి దర్శనాలు చేసుకుంటారు. ఈ జాతరలో పాల్గొనే రాజస్థాన్ భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పుణ్య ఫలాలు పొందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజస్థాన్ సీఎం తెలిపారు.

ఈ సేవల కోసం హెల్ప్‌లైన్ నంబర్లు

భక్తులు ఈ సౌకర్యాలను ఉపయోగించుకునేందుకు 'రాజస్థాన్ మండపం' వద్దకు చేరుకోవాల్సి ఉంటుంది. అధికారిక ప్రకటన ప్రకారం, భక్తులు తమకు కావలసిన సమాచారం కోసం ఈ క్రింది హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చు:

కంట్రోల్ రూమ్: 9929860529, 9887812885

దేవస్థాన్ శాఖ రాష్ట్ర కంట్రోల్ రూమ్: 0294-2426130

ఈ నంబర్ల ద్వారా భక్తులు ఎటువంటి సమస్యలకు పరిష్కారం పొందవచ్చు.

తెలుగు రాష్ట్రాల భక్తుల డిమాండ్

ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా 2025లో మొదటి రెండు రోజుల్లోనే 5.20 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఇందులో జనవరి 13న 1.70 కోట్ల మంది భక్తులు స్నానాలు చేయగా, జనవరి 14న మరింతగా 3.50 కోట్ల మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సమయంలో మరింత భక్తులకు సౌకర్యంగా సేవలు అందించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను సమర్థంగా చేపడుతున్నారు. ఈ క్రమంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు కూడా ఈ రాష్ట్రాల సీఎంలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

కర్ణాటకలో జులాయి సినిమా సీన్ రిపీట్.. పోలీసులు అటెళ్లారని పట్టపగలే బ్యాంకును దోచేసిన దొంగలు!

న్యూఢిల్లీ-నవభూమి: కర్ణాటకలో నేడు జులాయి సినిమా సీన్ రిపీట్ అయింది. ముఖ్యంగా పోలీసులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బందోబస్తు కోసం వెళ్లగా.. ఆ విషయం తెలుసుకున్న ఓ దొంగల ముఠా పక్కాగా ప్లాన్ వేసింది. పట్టపగలే మంగళూరులోని ఓ కోపరేటివ్ బ్యాంకులో దొంగతనానికి పాల్పడింది. అంతా చూస్తుండగానే 15 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలను చోరీ చేసిన వాళ్లు.. 5 లక్షల రూపాయల నగదును కూడా దోచుకెళ్లారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. కర్ణాటకలో దొంగలు రెచ్చిపోతున్నారు. వరుసగా చోరీలకు పాల్పడుతూ.. పెద్ద మొత్తంలో సొమ్ము కాజేస్తున్నారు. నిన్నటికి నిన్న ఎస్‌బీఐ ఏటీఎం వద్ద చోరీకి పాల్పడిన పలువురు దొంగలు.. కాల్పులు జరిపి మరీ 93 లక్షల రూపాయలు దోచుకెళ్లారు. ఇదిలా ఉండగా నేడు మంగళూరులోని ఓ కోపరేటివ్ బ్యాంకులోకి చొరబడ్డ దొంగల ముఠా.. అక్కడున్న వారందరినీ బెదిరించి 15 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలను దోచుకెళ్లింది. అంతేకాకుండా 5 లక్షల రూపాయల నగదును కూడా కొట్టేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. జులాయి సినిమాలో.. పోలీసులు రాజకీయ నాయకుడి బందోబస్తుకు వెళ్లగా అదును చూసి దొంగలు ఓ బ్యాంకును దోచేశారు. అచ్చం అలాంటి సీనే రిపీట్ అయింది కర్ణాటకలో. ముఖ్యంగా కర్ణాటక ముఖ్యమంత్రి మంగళూరు పర్యటనలో ఉన్నారు. ఈక్రమంలోనే స్థానిక పోలీసులు అంతా బందోబస్తు కోసం అక్కడకు వెళ్లారు. ఆ విషయం గుర్తించిన ఓ ఐదుగురు దొంగల ముఠా.. అదే జిల్లాలోని ఉల్లాల కుడ్ల సమీపంలోని కోపరేటివ్ బ్యాంకులో దోపిడీకి ప్లాన్ చేసింది. ముఖ్యంగా బ్యాంకులో వినియోగదారులు తక్కువగా ఉన్న సమయం గుర్తించి మరీ దొంగతనానికి పాల్పడింది. పట్టపగలు.. పలువురు వినియోగదారులు, ఉద్యోగులు మాత్రమే ఉండగా.. మారణాయుధాలతో బ్యాంకులోకి ప్రవేశించారా ఐదుగురు దొంగలు. ఆపై అందులోని వాళ్లందరినీ బెదిరించి.. 15 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలను కొట్టేశారు. అంతేకాకుండా 5 లక్షల రూపాయల నగదును కూడా దోచేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేయగా.. దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు అంతా బందోబస్తుకు వెళ్లడం, బ్యాంకులో దోపిడీ జరగడంతో.. ప్రజలంతా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు వ్యవస్థ సాధారణ ప్రజల అవసరాలను తీర్చడం కంటే.. రాజకీయ నాయకులకు బందోబస్తు ఏర్పాటు చేయడంపైనే ఎక్కువ దృష్టి పెట్టడం వల్లే ఇలాంటి సమస్యలు వస్తున్నాయంటూ ఆరోపిస్తున్నారు. ఇదంతా ఇలా ఉండగా.. గురువారం రోజు మిట్ట మధ్యాహ్నం బీదర్‌లోని ఓ ఎస్‌బీఐ ఏటీఎంలో డబ్బులు పెట్టేందుకు వచ్చిన సిబ్బందిపై ఇద్దరు దొంగలు కాల్పులకు పాల్పడ్డారు. ముందుగా ఉద్యోగులపై కారం చల్లి మొత్తం ఆరు రౌండ్ల కాల్పులు జరిపారు. అనంతరం 93 లక్షల రూపాయలు కల్గిన ఓ బాక్సును ఎత్తుకెళ్లిపోయారు. ఈ ఘటనలో ఓ సెక్యూరిటీ గార్డ్ ప్రాణాలు కోల్పోగా మరో ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డాడు. అయితే రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ముఖ్యంగా ఈ దొంగతనానికి పాల్పడ్డ దొంగలు ఇద్దరూ హైదరాబాద్ వచ్చినట్లు తెలుసుకున్న కర్ణాటక పోలీసులు.. వెంటనే హైదరాబాద్ చేరుకున్నారు. ఇక్కడి పోలీసులకు సమాచారం అందించగా.. చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. ఈక్రమంలోనే నిందితులు ఇద్దరూ అఫ్జల్ గంజ్‌లో ఉన్నట్లు తెలుసుకున్న పోలీసులు అక్కడకు వెళ్లారు. అప్పటికే నిందితుల్లో ఒకరైన అమిత్ కుమార్ మారు పేరుతో రాయ్‌పూర్‌కు వెళ్లేందుకు ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ప్రయత్నించాడు. అది గుర్తించిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసేందుకు వెళ్లగా కాల్పులు జరిపాడు. ఆపై తప్పించుకుని పారిపోయాడు. ఈక్రమంలోనే బస్సు క్లీనర్ తీవ్ర గాయాలపాలయ్యాడు. ఇప్పటికీ దొంగలు ఇద్దరూ హైదరాబాద్‌లోనే ఉన్నారని.. వారి కోసం గాలిస్తున్నట్లు ఇటు తెలంగాణ పోలీసులుతో పాటు కర్ణాటక పోలీసులు వివరిస్తున్నారు. వారి వద్ద తుపాకీలు ఉండడంతో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

మెట్రో రైళ్లలో విద్యార్థులకు 50 శాతం రాయితీ.. మోదీ ఏం చేయబోతున్నారు?

న్యూఢిల్లీ-నవభూమి: మరికొన్ని రోజుల్లోనే దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలు అన్నీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనేక ఎత్తులు వేస్తున్నాయి. అయితే తాజాగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అందులో ఢిల్లీలోని మెట్రో రైళ్లలో ప్రయాణించే పాఠశాల, కళాశాల విద్యార్థులకు 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. అలాగే ఆ రాయితీ భారాన్ని రాష్ట్రంతో పాటు కేంద్ర ప్రభుత్వం 50:50 శాతం భరించాలని ప్రతిపాదించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశరాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. దీంతో అక్కడి ప్రధాన పార్టీలన్నీ పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు విపరీతమైన వరాలు జల్లులు కురిపిస్తూ.. ఇతర పార్టీలపై విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ, ఆమ్ ఆద్మీ పార్టీ పెద్ద ఎత్తున పోటాపోటీగా విమర్శలు, ప్రతివిమర్శలు చేసుకుంటున్నాయి. అయితే తాజాగా ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. అందులో మెట్రో రైళ్లలో ప్రయాణించే విద్యార్థులకు 50 శాతం రాయితీ కల్పించాలని కోరారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. ఢిల్లీలోని అన్ని మెట్రో రైళ్లలో ప్రయాణించే పాఠశాల, కళాశాల విద్యార్థులకు 50 శాతం టికెట్ రాయితీని కల్పించాలని కోరుతూ.. అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని మోదీకి లేఖ రాశారు. రాయితీ కారణంగా పడే భారాన్ని కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా భరించాలని చెప్పారు. ముఖ్యంగా ఈ భారాన్ని చెరో 50 శాతం కట్టాలని ప్రతిపాదన చేశారు. ముఖ్యంగా ఢిల్లీలోని విద్యార్థులు ఎక్కువగా బడులు, కాలేజీలకు వెళ్లేందుకు మెట్రో రైళ్లపైనే ఎక్కువగా ఆధార పడుతున్నారని.. అందుకే వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించక తప్పదని కేజ్రీవాల్ వెల్లడించారు. ఇది మాత్రమే కాకుండా ఆప్ అధినేత కేజ్రీవాల్.. తాము వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని ఇప్పటికే ప్రకటించినట్లు చెప్పారు. అంతేకాకుండా ఇప్పటికే ఢిల్లీలోని మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మరి మెట్రో రైళ్లలో ప్రయాణించే విద్యార్థులకు 50 రాయితీపై ప్రధాని మోదీ ఎలా స్పందిస్తారో చూడాలి. కచ్చితంగా మోదీ ఇందుకు ఓకే చెప్పే అవకాశం కనిపిస్తోందని.. దీని వల్ల ఢిల్లీలోని బీజేపీకి చాలా ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ తర్వాత మూడు రోజులకు అంటే ఫిబ్రవరి 8వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈక్రమంలోనే అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటికే మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా.. బీజేపీ మాత్రం 59 స్థానాలకే అభ్యర్థులను ప్రకటించింది. ఈ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలతో పాటు కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ ఏర్పడనుంది. గతంలో ఒక్క సీటు కూడా సాధించలేని హస్తం పార్టీ సైతం ఈసారి ఎన్నికల్లో విజయం సాధించేందుకు గట్టిగా కృషి చేస్తోంది. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

255 మంది అధికారులకు నోటీసులు.. విషయం ఏంటంటే..

బళ్లారి (బెంగళూరు): -నవభూమి: ప్రభుత్వ అధికారుల పనితీరుపై జిల్లాలో 95 ఫిర్యాదులు నమోదు కాగా, వాటిని ఈ నెల 18వ తేదీన ఉప లోకాయుక్త అధికారి జస్టిస్ బి.వీరప్ప విచారించనున్నారు. వివిధ శాఖలకు చెందిన 255 మందిపై అధికారులు 95మంది లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. వీరందరికి జిల్లా లోకాయుక్త ఎస్పీ ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ నెల 18వ తేదీన జరగనున్న ఉప లోకాయుక్త విచారణలో నోటీసులు అందుకున్న అధికారులు, ఆయా శాఖల ప్రధాన అధికారులు విచారణకు హాజరు కావాల్సి ఉందని నోటీసులో సూచించారు.

అన్ని కేసులు విచారణ జరపనున్న ఉప లోకాయుక్త అధికారి అదేరోజు ఆదేశాలు జారీ పిర్యాదులు పరిష్కరించనున్నట్లు సమాచారం. చాలా వరకు కేసులు ఇప్పటికే విచారణ జరిగాయి. ఇంకా కొన్నికేసులు విచారణ చేయాల్సి ఉంది. ఉప లోకాయుక్త అధికారి బళ్ళారి పర్యటన నేపథ్యంలో జిల్లా పాలనామండలికి చురుకు ముట్టినట్లు అయింది. లోకాయుక్త అధికారులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి ఎపుడు వస్తారోనని అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. దీంతో రాత్రిపగలు తేడాలేకుండా ఆఫీసుల్లో పైళ్ళు సర్దేపనిలో నిమగ్నమయ్యారు.

జిల్లాధికారి ఆధ్వర్యంలో ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యాలయాల్లో ఎలాంటి దోషాలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో క్రింది స్థాయి ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయం ముఖ్యస్తులు విశ్రాంతి లేకుండా పనులు చేయిస్తున్నారు. గురువారం ఉపలోకాయుక్త అధికారి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తెల్లవారు జామున బళ్ళారి ఏపీఎంసీ, జిల్లా ఆసుపత్రి, తాసీల్దారు కార్యాలయం, బళ్ళారి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కళాశాల(బిమ్స్)లో రోగులకు అందుతున్న వైద్యసేవలు గురించి పర్యవేక్షించడం గమనార్హం.

జిల్లాస్థాయిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అవినీతికి సంబంధించి 30 కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు, ఇందులో 15ఏళ్ళ క్రితం నమోదైన కేసులు ఉన్నట్లు తెలిసింది. కొన్నికేసులకు సంబంధించి చార్జ్‌షీట్ వేసేందుకు సంబంధిత అధికారుల నుండి అనుమతి కోరినట్లు తెలిసింది. కొన్ని అభ్యర్థులు తిరస్కరించగా, కొన్ని అభ్యర్థలు మంజూరు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో ఒక ప్రశ్నకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానంలో ఈ వాస్తవాలు వెలుగుచూశాయి కేసుల స్వరూపం భిన్నంగా ఉండడంతో 18న విచారణ జరగనుందని అధికారుల సమాచారం.

తమిళనాడు సర్కారు, గవర్నర్‌పై సుప్రీం ఆగ్రహం.. గొడవలు ఆపకపోతే అలా చేస్తామంటూ హెచ్చరిక!

చెన్నై- నవభూమి: తమిళనాడులోని విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించే విషయంపై ప్రభుత్వంతో పాటు గవర్నర్ ఆర్.ఎన్ రవి మధ్య చాలా రోజులుగా గొడవలు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ వివాదంపై తాజాగా సుప్రీం కోర్టు స్పందించింది. ముఖ్యంగా డీఎంకే ప్రభుత్వంతో పాటు గవర్నర్ ఆర్.ఎన్ రవిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. త్వరగా ఈ సమస్యను పరిష్కరించుకోక పోతే తాము జోక్యం చేసుకొని పరిష్కరించాల్సి వస్తుందని హెచ్చరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం. తమిళనాడు సర్కారుతో పాటు ఆ రాష్ట్ర గవర్నర్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా వారిద్దరి మధ్య చాలా కాలంగా నడుస్తున్న వివాదాన్ని పరిష్కరించుకోవాలని లేని పక్షంలో తాము జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. తమిళనాడులో విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకానికి తన అధికారాలను పరిమితం చేసేందుకు రూపొందిచిన బిల్లులను ఆమోదించడానికి గవర్నర్ ఆర్.ఎన్ రవి నిరాకరించారు. దీంతో చాలా కాలంగా డీఎంకే ప్రభుత్వంతో పాటు రవి మధ్య గొడవ జరుగుతోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం. తమిళనాడు డీఎంకే ప్రభుత్వానికి, గవర్నర్ ఆర్.ఎన్ రవికి మధ్య జరుగుతున్న గొడవపై.. ఆ రాష్ట్ర సర్కారే సుప్రీం కోర్టులోపిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలోనే సుప్రీం కోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. ఇరు పక్షాలకు జస్టిస్ ఎస్సీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం వార్నింగ్ ఇచ్చింది. మీ మధ్య ఏర్పడిన సమస్యను మీరు పరిష్కరించుకోకపోతే మేము జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాల్సి వస్తుందని హెచ్చరించింది.

తమిళనాడు ప్రభుత్వం నిర్వహించే విశ్వవిద్యాలయాలకు గౌరవ ఛాన్సలర్‌గా తన హోదాలో వైస్ ఛాన్సలర్లను నియమించాలని గవర్నర్ ఆర్.ఎన్ రవి పట్టుబట్టడంతో ఈ వివాదం తలెత్తింది. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సిబ్బందిని నియమించే గవర్నర్ సామర్థ్యంపై కూడా ఇరుపక్షాలు విభేదిస్తున్నాయి. ముఖ్యంగా మద్రాస్ విశ్వవిద్యాలయం, భారతీయార్ విశ్వవిద్యాలయం, తమిళనాడు టీచర్స్ ట్రైనింగ్ యూనివర్శిటీకి వైస్ ఛాన్సర్లను నియమించడానికి.. గవర్నర్ రవి ఓకమిటీని ఏర్పాటు చేశారు. అయితే ఈ చర్య చట్ట విరుద్ధం అంటూ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి సభ్యులను తొలగించడంతో పాటు ఆ కమిటీని పునరుద్ధరించింది. అంతకు ముందే అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం నేతృత్వంలోని ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులతో సహా పలు బిల్లులను గవర్నర్ ఆమోదించేలా ఆదేశించాలని కోరుతూ కోర్టును ఆశ్రయించింది. బీజేపీ నియమించిన గవర్నర్ రవి ఉద్దేశ పూర్వకంగానే బిల్లులు ఆమోదించడంలో జాప్యం చేస్తున్నారని.. ఎన్నికైన పరిపాలను అణగదొక్కడం ద్వారా రాష్ట్రాభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించింది. అయితే 2023 నవంబర్‌లో విచారణ చేపట్టిన న్యాయస్థానం... 2020 సంవత్సరం నుంచి ఈ బిల్లులను ఎందుకు పెండింగ్‌లో పెట్టారంటూ గవర్నర్‌ను నిలదీసింది. ముఖ్యంగా 10 బిల్లులను రవి తిరస్కరించారని కూడా వెల్లడించింది. బీజేపీని వ్యతిరేకించే పార్టీల పాలనలో ఉన్న పంజాబ్, కేరళ రాష్ట్రాలు కూడా ఇదే విధమైన పిటిషన్లను విచారిస్తున్నట్లు తెలిపిన కోర్టు.. గవర్నర్ తన వద్దకు వచ్చిన బిల్లులను ఆమోదించకుండా.. అసెంబ్లీకి పంపించకుండా తన వద్దే ఉంచుకోవచ్చా అని కూడా ప్రశ్నించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం ఏ రాష్ట్ర గవర్నర్‌కు అయినా మూడు మార్గాలు మాత్రమే ఉన్నాయని న్యాయస్థానం తెలిపింది. ఒకటి బిల్లులను ఆమోదించడం, రెండోది ఆమోదించకుండా తిరస్కరించకుండా తన వద్దే ఉంచుకోవడం, మూడోది బిల్లులను రాష్ట్రపతికి పంపడం మాత్రమే చేస్తారని చెప్పింది. ఇక అప్పటి నుంచి పెండింగ్‌లోనే ఉన్న ఈ కేసుపై మరోసారి సుప్రీంకోర్టు విచారణ చేపట్టి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది.

గన్ లైసెన్స్ ఇవ్వండి ప్లీజ్..

బెంగళూరు: -నవభూమి: చిత్రదుర్గ రేణుకా స్వామి హత్య కేసులో నిందితుడిగా ఉన్న నటుడు దర్శన్ ఆత్మరక్షణ కోసం తుపాకీ లైసెన్స్‌ను కొనసాగించాలంటూ పోలీసులకు విన్నవించారు. హత్యకేసులో రెండో నిందితుడిగా ఉన్న దర్శన్‌ను అరెస్టు చేసిన పోలీసులు లైసన్స్ కలిగిన తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

ఆయన గన్ లైసెన్సును రద్దు చేయాలని పోలీసులు నిర్ధారించారు. దర్శన్ జైలులో ఆరునెలల పాటు ఉండటంతో లైసెన్స్‌పై పోలీసులు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ ఇటీవలే దర్శన్ బెయిల్‌పై విడుదలయ్యారు. దీంతో తుపాకీ ద్వారా సాక్ష్యులను బెదిరించే అవకాశం ఉందని, మీకు సంబంధించిన తుపాకీ లైసన్సును ఎందుకు రద్దు చేయరాదంటూ ఈనెల 7న

నాకు తెలిసిన సినిమా ఇదే : అనిల్ రావిపూడి

టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ దర్శకుడు అంటే వెంటనే గుర్తొచ్చే పేరు అనిల్ రావిపూడి. నందమూరి కళ్యాణ్ రామ్‌తో పటాస్ అనే సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చాడు అనిల్. ఆ తర్వాత సుప్రీమ్, రాజా ది గ్రేట్, ఎఫ్ 2, సరిలేరు నీకెవ్వరూ, ఎఫ్ 3, భగవంత్ కేసరి సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్నాడు. తాజాగా ఆయన దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం చిత్రం కూడా హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేశ్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటించిన ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో నటించింది. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోవడమే కాకుండా మంచి కలెక్షన్లు రాబడుతుంది. అయితే తాజాగా ఈ సినిమా సక్సెస్ వేడుకను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. నా 8 సినిమాలు ఒక్కో సినిమా ఒక్కో జర్నీ. ఇందులో చివరి 5 చిత్రాలు కంటిన్యూగా రూ.100 కోట్లు కలెక్ట్ చేశాయి. ఒక దర్శకుడిగా ప్రేక్షకులకు ఎలా థాంక్స్ చెప్పాలో అర్థం కావట్లేదు. అయితే కొందరూ కామెంట్లు చేస్తుంటారు. నా సినిమాలో కామెడీ క్రింజ్‌లాగా ఉంటుందని.. జబర్దస్త్ లాంటి షోలు నచ్చే ప్రేక్షకులకు ఈ సినిమాలు నచ్చుతాయని అంటుంటారు. వారికి నేను ఒక్కటే చెప్పాలి అనుకుంటున్నా.

మరో క్రేజీ సీక్వెల్ లో మృణాల్.. గోల్డెన్ ఛాన్స్..

క్రేజీ సీక్వెల్‌లో మృణాల్.. గోల్డెన్ ఛాన్స్.. తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలీడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది. తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్ళీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్‌తో డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది. అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట. 2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్‌ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు.

క్యూట్ ఆండ్రియా కవ్వింపులు



తమిళ్ సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గానే కాకుండా సింగర్‌గా ఇంకా పలు రకాలుగా రాణిస్తూ వస్తున్న ముద్దుగుమ్మ ఆండ్రియా జెరెమియా. ఈ అమ్మడు తక్కువ సమయంలోనే కోలీవుడ్‌లో ఎక్కువ పాపులారిటీని తెచ్చుకుంది. సినిమాల్లో నటించడం వల్లే కాకుండా పర్సనల్ లైఫ్ వల్ల కూడా ఈ అమ్మడు వార్తల్లో నిలిచిన విషయం తెల్సిందే. తెలుగు ప్రేక్షకులకు డబ్బింగ్ సినిమాలతో పాటు ఒకటి రెండు డైరెక్ట్ సినిమాల్లో నటించడం ద్వారా సుపరిచితం అయ్యింది. సింగర్‌గా ఈ అమ్మడు పాడిన పాటలు ఎన్నో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇండస్ట్రీలో హీరోయిన్‌గా సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న విషయం తెల్సిందే. కోలీవుడ్‌లో ఈ అమ్మడు తెరంగేట్రం చేసి దాదాపుగా 18 ఏళ్లు అవుతుంది. తెలుగులో ఈమె తడాఖా సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రాలేదు. దాంతో తమిళ సినిమా ఇండస్ట్రీకి పరిమితం అయ్యింది. అప్పుడప్పుడు మలయాళ సినిమాలు చేయడం ద్వారా సౌత్‌లోని అన్ని భాషల్లోనూ ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది. ఆండ్రియా సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. గత ఏడాది రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు ఈ ఏడాదిలో నాలుగు ఐదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం చేస్తున్న సినిమాలన్నీ కోలీవుడ్‌లోనే కావడం విశేషం. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా స్కిన్ షో ఫోటోలతో మత్తెక్కిస్తున్న ముద్దుగుమ్మ ఆండ్రియా మరోసారి తన ఫోటోలతో మతి పోగొడుతుంది. ఈసారి క్యూట్ లుక్‌లో స్కిన్ షో చేస్తూ కవ్వించే విధంగా చూస్తున్న ఆండ్రియా ఫోటోలకు తెగ లైక్లు వస్తున్నాయి. దాదాపుగా 3.5 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఆండ్రియా ఇలాంటి ఫోటోలను షేర్ చేయడం ద్వారా ఫ్యాన్స్‌కి ఫాలోవర్స్‌కి రెగ్యులర్‌గా కన్నుల విందు చేస్తూ ఉంటుంది. టాలీవుడ్‌లోనూ ఈ అమ్మడికి ఉన్న ఫాలోవర్స్ తెలుగులో ఈమె మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నారు. ' రేటెడ్‌కి రూ.100 కోట్లు గత ఏడాది సైంధవ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడికి ఆ తర్వాత పెద్దగా టాలీవుడ్ నుంచి పిలుపు రాలేదు. కానీ ఈ స్థాయి అందంగా ఉన్న ఆండ్రియాను ఎందుకు తెలుగు ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోవడం లేదు అంటూ ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆండ్రియా ఫోటో షూట్‌ని రెగ్యులర్‌గా చూస్తే కచ్చితంగా ఫిల్మ్ మేకర్స్ ఆమెని పిలిచి మరీ సినిమాల్లో ఆఫర్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పలు అవార్డులను సొంతం చేసుకున్న ఆండ్రియా మరో పదేళ్ల పాటు ఇదే అందంతో ఆకట్టుకునే అవకాశాలు ఉన్నాయి.

సంక్రాంతి 100 కోట్ల క్లబ్.. ఏ సినిమాకు ఎంత టైమ్ పట్టిందంటే..

సంక్రాంతి పండుగ అంటేనే తెలుగు చిత్ర పరిశ్రమకు స్పెషల్ బూస్ట్ లాంటిది. ఎడాది మొదటి పండగలో ఇండస్ట్రీకి మంచి సక్సెస్ రేట్ అందితే ఒక పాజిటివ్ వైబ్ క్రియేట్ అవుతుంది. ప్రతి సంవత్సరం పెద్ద సినిమాలు ఈ సీజన్‌లో విడుదలై బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంటాయి. 2025 సంక్రాంతి సీజన్ కూడా అలాంటిదే. అయితే ఈసారి విడుదలైన మూడు ప్రధాన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద తమదైన రికార్డులను క్రియేట్ చేసుకోవడం విశేషం. ప్రత్యేకించి, మూడు చిత్రాలు గ్రాస్ పరంగా సెంటరీ మార్క్ ను అందుకోవడంలో పోటీ పడటం విశేషం. గోల్డెన్ లెగ్ రష్మిక స్టార్ హీరో శాపానికి విరుగుడు గేమ్ చేంజర్ మొదటగా, గేమ్ చేంజర్ గురించి చెప్పుకుంటే, ఈ చిత్రం రెండో రోజుకే రూ. 100 కోట్ల మార్క్ ను అందుకుంది. రామ్ చరణ్ శంకర్ కాంబినేషన్‌పై ఉన్న భారీ అంచనాలు, ప్రీ రిలీజ్ హైప్, తొలిరోజు భారీ ఓపెనింగ్స్ దీనికి కారణం. అంతే కాకుండా అత్యధిక థియేటర్స్‌లో ఈ సినిమా రిలీజ్ అయ్యింది. భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం రెండో రోజుకు 100 కోట్ల క్లబ్‌లో చేరడం చరణ్ కెరీర్ లో మరో బెస్ట్ రికార్డ్‌గా నిలిచింది. కానీ, టాక్ మిశ్రమంగా ఉండడం వసూళ్లపై కొంత ప్రభావం చూపింది. ఇక సంక్రాంతికి వస్తున్నాం చిత్రం విషయానికి వస్తే, ఈ సినిమా మూడవ రోజునే 100 కోట్ల క్లబ్ లో చేరింది. వెంకటేశ్ కెరీర్ లోనే ఇదొక గొప్ప ఫీట్ గా చెప్పుకోవచ్చు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కుటుంబ వినోదాన్ని ప్రధానంగా ఉంచి రూపొందించబడింది. ప్రేక్షకుల నుండి వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్ ఈ సినిమాకు బలంగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద కొనసాగుతున్న హవా చూస్తే, ఇది వెంకటేశ్ కెరీర్ లో అత్యధిక వసూళ్ల చిత్రం అవ్వడం ఖాయమనే అనిపిస్తుంది. డాకు మహారాజ్ మాత్రం నాలుగో రోజున 100 కోట్ల మార్క్‌ను అందుకుంది. బాలకృష్ణ మాస్ ఫాలోయింగ్ ఎలా ఉంటుందో రుజువు చేసింది

మళ్లీ చిక్కుల్లో కంగన 'ఎమర్జెన్సీ'

క్వీన్ కంగన రనౌత్ నటించిన 'ఎమర్జెన్సీ' రాజకీయ ప్రాధాన్యం కారణంగా, రిలీజ్ ముందు చాలా కష్టాలను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. సెన్సార్ సర్టిఫికేషన్ రకరకాల కారణాలతో జాప్యం కాగా పలుమార్లు రిలీజ్ ని వాయిదా వేయాల్సి వచ్చింది. సిక్కు వ్యతిరేక ఉద్యమాలతోను సమస్యల్ని ఎదుర్కొంది. ఎట్టకేలకు ఈ సినిమా ఈరోజు(17జనవరి) విడుదలైంది. కానీ పంజాబ్‌లో ఈ సినిమాని నిషేధించాలని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ పిలుపునిచ్చింది. సిక్కుల వ్యతిరేక చిత్రం 'ఎమర్జెన్సీ'ని పంజాబ్‌లో నిషేధించాలని ఎస్.జి.పి.సి డిమాండ్ చేసింది. గురువారం, అంటే సినిమా విడుదలకు ఒక రోజు ముందు %బాబ్రజ% అధ్యక్షుడు హర్జిందర్ సింగ్ ధామి పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌కు ఒక లేఖ రాసి, ఆ సినిమాను రాష్ట్రంలో విడుదల చేయకూడదని వాదించారు. కంగనా తన సినిమాలో సిక్కులను కించపరిచారని ఆయన ఆరోపించారు.

%ఎస్.జి.పి.సి ఇప్పటికే తన కార్యనిర్వాహక కమిటీ తీర్మానాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి పంపింది. దీనిలో ఈ సినిమాను పంజాబ్‌లో ప్రదర్శించడానికి అనుమతి లేదని స్పష్టంగా పేర్కొంది. ఎందుకంటే ఇది సిక్కులను కించపరిచే పథకం కింద నిర్మించిన సినిమా అని లేఖలో ఆరోపించారు. కమిటీ తీర్మానం జరిగినా కానీ విచారకరంగా, మీ (భగవంత్ మాన్) నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం ఈ దిశగా ఎటువంటి చర్య తీసుకోలేదని ఆరోపించింది. ఈ సినిమా జనవరి 17న విడుదలైతే, అది సిక్కు ప్రపంచాన్ని ఆగ్రహానికి గురి చేస్తుందని లేఖలో పేర్కొన్నారు. సిక్కుల పవిత్ర పుణ్యక్షేత్రం, ఇతర గురుద్వారాలపై దాడులు, సిక్కుల మారణహోమం (1984)కు సంబంధించిన వాస్తవాలను దాచడం ద్వారా ఈ సినిమా సిక్కు వ్యతిరేక ఎజెండా కింద విషాన్ని వ్యాప్తి చేయడానికి పనిచేస్తుందని శిక్కు సమాజం ఆరోపించింది. కాబట్టి ఈ సినిమాను పంజాబ్‌లో ప్రదర్శించడాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాం. విడుదకు ముందు కూడా మేం దీనిని డిమాండ్ చేసామని ఎస్‌జిపిసి ప్రతినిధులు అన్నారు. కంగనా రనౌత్ ఎమర్జెన్సీపై గురుద్వారా కమిటీ అభ్యంతరం వ్యక్తం చేయడం ఇదే మొదటిసారి కాదు. గత సంవత్సరం కూడా, ఈ సినిమాపై పలుమార్లు ఫిర్యాదులు అందాయి. దీని ఫలితంగా విడుదల ఆలస్యం అయింది. స్వతంత్ర భారతదేశ చీకటి అధ్యాయంగా చెప్పుకునే 1975 – 1977 మధ్య మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ విధించిన 21 నెలల ఎమర్జెన్సీ కాలంపై తెరకెక్కిన చిత్రమిది. కంగన స్వయగా నటించి స్వీయదర్శకత్వంలో నిర్మించారు. ఈ చిత్రంలో జయప్రకాష్ నారాయణ్‌గా అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పాడే, పుపుల్ జయకర్‌గా మహిమా చౌదరి, ఫీల్డ్ మార్షల్ సామ్ మానేక్షాగా మిలింద్ సోమన్ నటించారు. 17 జనవరి 2025న థియేటర్లలోకి విడుదలైంది. ఇప్పటికే ఎమర్జెన్సీపై సమీక్షలు వచ్చాయి.

రాష్ట్రపతి చేతుల మీదుగా ఖేల్ రత్న అందుకున్న షూటర్ మనూభాకర్, చెస్ చాంపియన్ గుకేశ్

న్యూఢిల్లీ-నవభూమి: ఒలింపిక్స్ మెడలిస్ట్ షూటర్ మనూ భాకర్, చెస్ వరల్డ్ చాంపియన్ డీ గుకేశ్.. ఇవాళ మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డులు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆ అవార్డులను స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరిగింది. హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్ గోల్డ్ విన్నింగ్ హైజంపర్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న పురస్కారాలను అందుకున్నారు.

22 ఏళ్ల షూటర్ మనూ భాకర్ .. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది. గత ఏడాది ఆగస్టులో జరిగిన క్రీడల్లో ఆమె 10మీ ఎయిర్ పిస్తోల్, 10మీ ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ టీం ఈవెంట్లలో బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇక 18 ఏళ్ల చెస్ చాంపియన్ గుకేశ్.. యువ ప్రపంచ చాంపియన్ అయ్యాడు. చైనాకు చెందిన డింగ్ లీరెన్‌ను ఓడించి ఆ టైటిల్ అందుకున్నాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో చెస్ క్రీడాకారుడిగా నిలిచాడు.

5 కిలోల బియ్యం, బ్రష్‌లు, సబ్బులు.. వాంఖడే గ్రౌండ్స్‌మెన్‌కు ఎంసీఏ బహుమతులు

న్యూఢిల్లీ-నవభూమి: సంపాదనపరంగా ఎంసీఏకు ఆదాయం తక్కువేమీ కాదు. ఇటీవలే ఎంసీఏ ప్రఖ్యాత వాంఖడే క్రికెట్ మైదానం స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా.. స్టేడియం నిర్వహణను చూసుకునే గ్రౌండ్ సిబ్బందికి 'సత్కారం' పేరుతో ఎంసీఏ ఇచ్చిన బహుమతులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'జంబో గిఫ్ట్ హ్యాంపర్' పేరిట 178 మంది వాంఖడే సిబ్బందికి ఎంసీఏ పంపిణీ చేసిన ఆ కిట్‌లో.. ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల పప్పు, ఒక టీ షర్ట్, తువ్వాలు, పెన్నులు, సబ్బులు, కొబ్బరి నూనె, దువ్వెన, టూత్ బ్రష్, పేస్ట్, గొడుగు, బెడ్‌షీట్ వంటి కిరాణా కొట్టు సామాన్లున్నాయి. ఇది చూసిన సిబ్బంది అవాక్కై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

క్వార్టర్స్‌కు సింధు, కిరణ్

ఢిల్లీ-నవభూమి: ఇటీవలే వివాహ బంధంలోకి అడుగిడిన స్టార్ షట్లర్ పీవీ సింధు.. పెండ్లి తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో అదరగొడుతోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఓపెన్‌లో ఆమె క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. సింధుతో పాటు పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి, భారత స్టార్ జోడీ సాత్విక్-చిరాగ్ సైతం క్వార్టర్స్ బెర్తును ఖాయం చేసుకున్నారు. గురువారం ఇక్కడ జరిగిన మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో సింధు.. 21-15, 21-13తో జపాన్ అమ్మాయి మనామి సుయిజును ఓడించింది. మరోవైపు కిరణ్ 22-20, 21-13తో అలెక్స్‌ను ఓడించి క్వార్టర్స్ చేరుకున్నాడు. పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో సాత్విక్-చిరాగ్ 20-22, 21-14, 21-16తో ఒకమురా-మిసుహాషి

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**